


# విజయభాను


విశాఖపట్నం, బుధవారం 15-11-2023 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 48 సంచిక : 57 పేజీలు : 08 వెల : 1 రూపాయి




## మూడోసారి అధికారమిస్తే
# అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

ఇండోర్ : ప్రపంచదేశాల్లో భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ నిలుస్తుందని నిపుణులంతా చెబుతున్నారని ప్రధాని మోదీ అన్నారు. మూడోసారి తాను ఇక్కడే ఉంటే (ప్రధాని స్థానంలో) మన దేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానంలోకి తీసుకు వెళ్లే పూచీ తనదని హామీ ఇచ్చారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగియవస్తుండటంతో ప్రధాని సుడిగాలి పర్యటన జరుపుతున్నారు. బెటుల్, షాజపూర్, జబువా ర్యాలీల్లో పాల్గొంటున్నారు. షాజాపూర్ ఎన్నికల ర్యాలీలో మంగళవారంనాడు ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని మధ్యప్రదేశ్ నుంచి తమకు రిపోర్టులు అందుతున్నాయని, కాంగ్రెస్ ఓటమిని అంగీకరించక తప్పదని అన్నారు. అవినీతి, లూటీలు చేయడం హస్తానికి (కాంగ్రెస్) బాగు తెలుసునని, కాంగ్రెస్ ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ వినాశనం తప్పదని ప్రధాన నరేంద్ర మోదీ అన్నారు. "కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలు మోదీ గ్యారెంటీల ముందు నిలవవు. మోదీ గ్యారెంటీ ఇచ్చారంటూ ఆ హామీని నెరవేర్చితీరుతారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ వినాశనం తప్పదనే విషయం ప్రజలందరికీ తెలుసు. ఈ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ అవినీతి, ప్రభుత్వ ఖజానా లూటీలను నిలువరించాలి" అని మోదీ పిలుపునిచ్చారు. దేశ ప్రజలు చైనాలో తయారైన మొబైల్ ఫోన్స్‌ను వాడుతున్నారంటూ రాహుల్ గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యలను మోదీ తిప్పికొట్టారు. కాంగ్రెస్‌కు తరువాయి 2లో..

## నేడు రాష్ట్ర గవర్నర్ అరకులోయ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



అరకులోయ: (విజయ భాను న్యూస్) నేడు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అరకులోయలో పర్యటనకు ఏర్పాటు పూర్తి ఐ నటు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని జారండ్ రాష్ట్రంలో ప్రారంభిం చనున్న కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ ప్రారంభిస్తారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై మూడు వాహనాలు గర్నర్ చేతుల్లో మీదుగా జెండా ఊపి ప్రారంభిస్తారానారు ఏజెన్సీ మండలాలు పంచాయతీలో పర్యటిస్తాయని చెప్పారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలపై కార్నివాల్ నిర్వహిస్తున్నామని చెప్పారు. జన జాతీయ గౌరవ దివస్, దీక్షిత్ భారత్ సంకల్పయాత్ర తరువాయి 2లో..

## బరిలో 2,898 మంది అభ్యర్థులు..
## ముగిసిన నామినేషన్ల పరిశీలన

తెలంగాణ: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల పరిశీలన కార్యక్రమం ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 606 నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. పరిశీలన తర్వాత ఎన్నికల బరిలో 2,898 మంది అభ్యర్థులు బరిలో ఉండనున్నారు. ఈ నెల 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. ఈ నెల 3న ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడిన విషయం తెలిసిందే. ఈ నెల 10 వరకు నామినేషన్ల కార్యక్రమం కొనసాగింది. 4798 మంది అభ్యర్థులు 5716 సెట్ల నామినేషన్లు దాఖలు తరువాయి 3లో..

# ప్రపంచస్థాయి విద్యకు ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పీట

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



గుంటూర, (విజయభాను న్యూస్) : పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి చదువేనని.. అందుకే ప్రపంచస్థాయి విద్యకు ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పీట వేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నేడు బాలల దినోత్సవం సందర్భంగా ఎక్స్ ద్వారా బాలబాలికలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన.. దేశ తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఘన నివాళులూ అర్పించారు. "మనం మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి చదువు. ఆ దిశగా అడుగులు వేస్తూ, ప్రపంచస్థాయి విద్యకు పెద్దపీట వేస్తూ.. ఇంగ్లీష్ మీడియం బోధనను తీసుకువచ్చాం. మన పిల్లలు జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత పెంచాం. అంగన్‌వాడీల నుంచి కాలేజీల వరకు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చాం" అని సందేశంలో సీఎం జగన్ తెలియజేశారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయనకి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపిన సీఎం జగన్.. రాష్ట్రంలోని తరువాయి 2లో..

# వ్యవసాయ వృద్ధిరేటులో దేశంలోనే 6 వ స్థానంలో ఏపీ

- బీజేపీ అభ్యర్థికి పురందేశ్వరి ఓటు వేయలేదా?
- నేటి బాలలే రేపటి దేశ భవిత.
- ఎంపీ(రాజ్యసభ), వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి



అమరావతి (విజయభాను న్యూస్) : ప్రతిపక్ష నేత చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం -6.5 శాతం ప్రతికూల వ్యవసాయ వృద్ధి రేటు నమోదు చేస్తే జగన్మోహన్ రెడ్డి పాలనలో 8.2 శాతం పెరుగుదల నమోదు చేసిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా మంగళవారం పలు అంశాలపై స్పందించారు. చంద్రబాబు హయాంలో 2018-19 సంవత్సరంలో వ్యవసాయ వృద్ధిరేటులో దేశంలో 27వ తరువాయి 2లో..

## కోస్తాంధ్రలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం: వాతావరణశాఖ



అమరావతి: ఆగ్నేయ బంగాళాఖాతంలో అండమాన్ నికోబార్ పరిసర ప్రాంతాల్లో అల్పపీడన ప్రాంతం ఏర్పడింది. క్రమంగా ఇది వాయువ్యదిశగా కదులుతూ పశ్చిమ బంగాళాఖాతంలో బుధవారానికి వాయుగుండంగా మారే సూచనలు కనిపిస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. 16వ తేదీ నాటికి తీవ్రవాయుగుండంగా తరువాయి 2లో..

## కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణకు గ్రీన్ సిగ్నల్

### టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు



తిరుమల: టీటీడీ పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. టీటీడీలోని అర్హులైన ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ఆమోదం తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్న ప్రభుత్వ తరువాయి 3లో..

# ఏయూకి నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్

- ఏయూ చరిత్రలో తొలిసారిగా 3.74 గ్రేడింగ్
- కొత్తచరితను లిఖించిన ఏయూ
- శతాబ్ది ఉత్సవాల సమయంలో ఏయూకు నూతన శక్తిని ఇచ్చిన నాక్




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కొత్త చరిత్రను లిఖించింది. దేశంలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు మార్గదర్శిగా నిలచే అత్యున్నత ఘనతను సాధించింది. ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించిన నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్(ఎన్ఏఏసి) కమిటీ ఏయూకు నాక్ ఏ ప్లస్, ప్లస్ ర్యాంక్, 3.74 గ్రేడింగ్ సాధించింది. మంగళవారం ఉదయం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ 98 సంవత్సరాల ఏయూ చరిత్రలో సువర్ణాక్షణాలతో లిఖించే రోజుగా ఇది నిలుస్తుందన్నారు. దేశంలోని అతితక్కువ విశ్వవిద్యాయాలకు అరుదుగా దక్కే అవకాశాన్ని ఏయూ సాధించిందన్నారు. దేశంలోనే అత్యుత్తమంగా నిలుస్తూ 3.74 స్కోర్‌ని సాధించిందన్నారు.

విశ్వవిద్యాలయాల విభాగంలో దేశంలో ఇప్పటి వరకు కేవలం మూడు వర్సిటీలు మాత్రమే 3.70 స్కోర్‌ను దాటాయని,వీటిలో 3.74 స్కోర్‌తో ఏయూ ఒకటన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఓవరాల్ విభాగంలో మెదటి 100 స్థానాలలో నిలచి నాక్ స్కోర్‌లో 3.74 స్కోర్ కలిగిన ఏకైక వర్సిటీగా ఏయూ ఉందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు రానున్న 7 సంవత్సరాలకు అమలులో ఉంటుందన్నారు. క్వాలిటేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా నాక్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఏయూలో ప్రతీ విభాగాన్ని, సమాచారాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి అందించిన ర్యాకింగ్‌గా ఇది నిలుస్తుందన్నారు. 2030 సంవత్సరం వరకు నాక్ గుర్తింపును ఏయూ కలిగి ఉంటుందన్నారు

విదేశాలలో ఏయూ క్యాంపస్ స్థాపించే అవకాశం....

అత్యుత్తమ నాక్ ర్యాంక్ ఫలితంగా ఏయూ తరువాయి 2లో..




## ఇండస్ హాస్పటల్ లో గుండె రోగులకు అరుదైన బృహద్ధమని పరికరం అమరిక విజయవంతం




విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : గుండె బృహద్ధమనికి సంబంధించిన అరుదైన అనూరిజం ప్రాణాంతక వ్యాధులుతో బాధపడు తున్న ఇద్దరు రోగులకు శస్త్రచికిత్స, కోత లేని టవర్ వైద్య విధానంలో ఎండోవాస్కులర్ డివైస్ ను విజయవంతంగా గుండెలో అమర్చి వారి ప్రాణాలను కాపాడినట్లు ఇండస్ హాస్పిటల్స్ కార్డియో థొరాసిక్, వాస్కులర్ సర్జన్ డాక్టర్ హరివదన్ లుక్కా తెలియజేశారు. మంగళవారం హెూటల్ దస్పల్ల సమావేశ మందిరంలో వాసుగన్ మెడికల్ స్పెషాలిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ ఇండస్ ఆసుపత్రి వైద్య బృందం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొదటి కేసు అనకాపల్లి జిల్లాకు చెందిన 38 ఏళ్ల వ్యక్తి థొరాసిక్ అయోర్టిక్ అనూరిజం గుండె బృహదమని చీలికతో అత్యవసర గదికి వచ్చారని, ఇండస్ హాస్పిటల్లో కోతలేని టవర్ ప్రక్రియను ఎంచుకున్నారన్నారు. రెండవ కేసు కింద

క్లాస్-4 థొరాసిక్ బృహద్ధమని చీలిక , ఎడమ కాలు ఛిద్రమైన గాయంతో రోడ్డు ప్రమాదానికి గురైన దాదాపు 21 ఏళ్ల యువకుడు ఇండస్ ఆసుపత్రిలోని అత్యవసర విభాగానికి రావడం జరిగిందని, రోగి దాదాపు 3 సార్లు కార్డియాక్ అరెస్టుకు గురయ్యాడని,రోగి హృదయం అత్యవసర చికిత్సతో పునరుద్ధించబడిన తర్వాత కోతలేని టవర్ పరికరంతో ఆపరేషన్ చేయబడిందన్నారు. అతని ప్రాణం రక్షించబడినప్పటికీ, దురదృష్టవశాత్తు పూర్తిగా నలిగి పోయి ఛిద్రమైన కాలు తీసి వేయ వలసి వచ్చిందన్నారు. అయితే ఇండస్ కార్డియాక్ వైద్య బృందం ఎంతో విజయవంతంగా గుండె బృహద్గమని దగ్గర పరికరాన్ని అమర్చడం జరిగిందన్నారు.

బృహద్ధమనికి సంబంధించిన వ్యాధులు ప్రధానంగా బృహద్ధమని ఉబ్బడం మరియు పగిలిపోవడం, చిట్లడం మరియు చీలిక (అనూరిజం/డిసెక్షన్) అనే రకాలు గా ఉన్నాయి. ప్రారంభమే అతి తీవ్రతగా వస్తుంది మరియు ప్రాణాపాయ పరిస్థితులకు దారి తీస్తుంది. ఏదైనా అత్యవసర విపత్తు సంభవించక ముందే ఈ వ్యాధులను గుర్తించి నట్లయితే సులభంగా చికిత్స చేయవచ్చు ను.చాలా వరకు ఈ బృహద్ధమని రక్తనాళాల వ్యాధులు (ఉబ్బెత్తు) యాదృచ్ఛికంగా గుర్తించ బడతాయన్నారు. మొదట్లోనే గుర్తించక పొతే అవి గణనీయంగా విస్తరించి దుష్ప్రలితాలకు కారణమవుతాయన్నారు. ముందే గుర్తించక పోవడం వలన వ్యాధి తీవ్రమై ప్రధాన రక్తనాళం బృహద్ధమని చీలిపోవడమో, చిరిగి పోవడమో, పగిలిపోవడమో జరుగుతుంద్నారు. ఫలితంగా తక్షణ మరణం సంభవించే అవకాశం ఉందన్నారు. ఈ రెండు కేసుల విషయంలో పోలీసు కమిషనర్, ఏడిసిపి ట్రాఫిక్ పోలీసుల సహకారంతో వెనువెంటనే హైదరాబాద్ నుండి విశాఖపట్నం వరకు సకాలంలో గుండెకు సంబంధించిన డివైస్ బదిలీ కోసం గ్రీన్ ఛానల్ ఏర్పటు చేసారని తెలిపారు.

ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ వైద్య బృందం డాక్టర్ సుజాత విప్పర్ల మాట్లాడుతూ 50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు, రక్తపోటు మరియు రక్త నాళాల వ్యాధుల కుటుంబ చరిత్ర ఉన్నవారు, బైపాస్ సీఏబిజీ రోగులు, స్టెంట్లు వేసిన పిటిసిఎ రోగులు దీర్ఘకాలిక ధూమపానం చేసేవారిలో ఈ వ్యాధి ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువ ఉంటుందని తెలిపారు.

బృహద్ధమనికి సంబంధించిన వ్యాధులు ప్రధానంగా బృహద్ధమని ఉబ్బడం, పగిలిపోవడం, చిట్లడం, చీలిక అనూరిజం,డిసెక్షన్ అనే రకాలుగా ఉన్నాయని ప్రారంభమే అతి తీవ్రతగా వస్తుందని, ప్రాణాపాయ పరిస్థితులకు దారి తీస్తుందన్నారు. ఏదైనా అత్యవసర విపత్తు సంభవించక ముందే పరీక్షలు చేయించుకుని ఈ వ్యాధులను గుర్తించినట్లయితే సులభంగా చికిత్స చేయవచ్చునన్నారు

మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎస్.ఎస్.శ్రీధర్

ఇండస్ హాస్పిటల్స్ కార్డియాలజీ విభాగంలో సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ వైద్య బృందం డాక్టర్ సుజాత విప్పర్ల,డాక్టర్ అనిల్ కుమార్ మహాపాత్రో, డాక్టర్ టి.రాకేష్, డా. మాధవ నాయుడు, డా.నాగ నరసింహా రెడ్డితో కూడిన ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ విభాగం బృందం, అనస్థీషియాలజీ విభాగం సహాయక సిబ్బంది ఈ కేసుల విజయంలో నిబద్ధత,అంకిత భావంతో సహకరించారని తెలియజేశారు.

## అయ్యప్ప స్వామి నిత్య అన్నదాన సంతర్పణ కార్యక్రమం లో అవంతి



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : జీ వి ఎం సీ భీమిలి జోన్ మూడవ వార్డ్ లో ఉన్న శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి ధ్యాన మందిరం సేవా సంఘం లో మంగళవారం నుంచి 45 రోజులు వరుకూ నిత్య అన్నదాన సంతర్పణ కార్యక్రమం సేవా సంఘం వారు ఏర్పాటు చేసిన అన్నదాన సంతర్పణ కార్యక్రమం ను అలాగే శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి ధ్యాన మందిరం సేవా సంఘం నూతన పునర్నిర్మాణంను శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభించారు ఈ కార్యక్రమం లో అయ్యప్ప భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు

## శ్రీ హెల్ప్ఆల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం




విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : శ్రీ హెల్ప్ అల్ అసోసియేషన్, పి ఎం పాలెం శిష్టకరణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బాలల దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులు గా బ్యూటిషన్ బి.ప్రమీల, జి.జి రామారావు మరియు అధ్యక్షులు లయన్ డొంకాడ అనిల్ కుమార్ పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ నేటి బాలలను భవిష్యత్ లో ఉన్నత పౌరులుగా తీర్చి దిద్దేందుకు విద్యార్థి దశలోనే బాటలు వేయాలన్నారు. విద్యార్ధులకు ఒత్తిడి లేని విద్య ను అందించాలన్నారు. విద్యాబుద్ధులు నేర్పడం తో పాటు ఆటపాటల పట్ల చిన్నారులకు ఆసక్తి కలిగించడం ద్వారా మానసిక వికాసం తో విద్య ను అభ్యసిస్తారని పేర్కొన్నారు. పిల్లల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు వివిధ పోటీలుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మండవకురిటి లక్ష్మి, ఉపాధ్యక్షురాలు పాడి కనకమహాలక్ష్మి, సహాయక కార్యదర్శి దుర్గాదేవి భవాని, సభ్యులు మేరీ రమ్య, పొట్నూరు కుశుబు, సతీ పార్వతి, డొంకాడ వసంత, నమ్మి సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## పీఎంపాలెం పరశురామ్ స్వామి పీఠంలో నిత్యా అన్నదానం



విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : కార్తీక మాసం సందర్భంగా మాల దరణ భక్తులకు నెల రోజుల పాటు పీఎంపాలెం పరశురామ్ స్వామి పీఠంలో నిత్యా అన్న దానం నిర్వహిస్తున్నట్లు శిష్య బృదం మంగళవారం తెలిపారు. సుమారు నెల రోజుల పాటు నిర్వహించే ఈ అన్న సమారాధనలో మాల దరణ ధరించిన స్వాములు, భవానీలు ఎవరైనా భిక్షకు రావచ్చుని గురు స్వామి పరశురామ్ తెలిపారు. జీవీఎంసీ జోన్ 2 పరిధి 6 వ వార్డు లక్ష్మి వాణి పాలెంలో ఉన్న తమ పీఠంలో ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కావున మాలధారణ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అండర్ 14 రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ జట్టుకు సన్ స్కూల్ విద్యార్థి



భీమునిపట్నం : విజయభాను న్యూస్ స్థానిక సన్ స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న చేట్ల కార్తీక్ అనే విద్యార్థి అండర్ 14 రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27 న అండర్ 14, జిల్లాస్థాయిలో విశాఖపట్నం ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరిగిన ఫుట్ బాల్ పోటీలలో సెలక్ట్ అయ్యాడని.సన్ స్కూల్ కరస్పాండెంట్.కైతపల్లి శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల .22 నుండి 23 వరకు జరుగబోవు రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలియజేసారు, శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను మరియు కార్తీక్ ను అభినందించారు.

## పంచకర్లకు అభినందనలు తెలిపిన జన సైనికుడు సుందరపు



పరవాడ :- జనసేన తెలుగుదేశం పార్టీల మధ్య నియోజకవర్గ పరిధిలో నిర్వహించే సమావేశాలకు జనసేన పార్టీ పక్షాన పెందుర్తి నియోజకవర్గం బాధ్యులుగా ( పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ) నియమితులైన పంచకర్ల రమేష్ బాబుకు పరవాడ జనసేన నాయకుడు సుందరపు శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు.. ఈనెల 14వ తేదీ నుండి మూడు రోజులు పాటు ఉభయ పక్షాలు నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశాలు విజయవంతం కావాలని పెందుర్తి నియోజకవర్గం లో జనసేన జెండా విజయ డంకా మోగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు త్రినాథ్ జనసేనకార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచకర్లను కలిసిన జనసేన నాయకురాలు గోన్నా పంచకర్లకు అభినందనలు తెలియజేసిన రమాదేవి



పరవాడ :- జనసేన తెలుగుదేశం పార్టీల మధ్య నియోజకవర్గ పరిధిలో నిర్వహించే సమావేశాలకు జనసేన పార్టీ పక్షాన పెందుర్తి నియోజకవర్గం బాధ్యతలు (పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ) గా నియమితులైన పంచకర్ల రమేష్ బాబుకు పరవాడ జనసేన నాయకురాలు గొన్న రమాదేవి అభినందనలు తెలియజేశారు ఈనెల 14వ తేదీ నుండి మూడు రోజులు పాటు ఉభయ పక్షాలు నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమావేశాలు విజయవంతం కావాలని రానున్న రోజుల్లో పెందుర్తి గడ్డపై జనసేన జెండా ఎగరవేయడం ఖాయం అని అన్నారు.

# ఏయూకి నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్



ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ హెూదాకు దరఖాస్తు చేసే అవకాశం సాధించిందన్నారు. అదే విధంగా ఏయూకి విదేశాలలో సైతం తమ క్యాంపస్‌ను ప్రారంభించే అవకాశం లభిస్తుందన్నారు. రీసెర్చ్ నిధులు మంజూరుకు ఈ ర్యాకింగ్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో విదేశీ విద్యార్థులు సైతం పెద్దసంఖ్యలో ఏయూలో చేరడానికి ఆసక్తి చూపుతారన్నారు.

రాష్ట్రానికే గర్వకారణంగా నేడు ఏయూ నిలుస్తోందన్నారు.నాక్‌లో ఏయూ సిజిపిఏ ఐఐఎస్ఈ బెంగళూరు ని దాటేసిందన్నారు. రానున్న కాలంలో ఏయూ మరిన్ని సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. ప్రస్తుతం సాధించిన స్కోర్‌ని నిలుపుకుంటూ, రోల్ మోడల్‌గా నిలుస్తున్న ఏయూ మరింత శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు.

ఏడు అంశాలపై అధ్యయనం....

నాక్ కమిటీ ఏయూలో సందర్శించిన సమయంలో ఏడు అంశాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తుందన్నారు. కరికులం, టీచింగ్-లెర్నింగ్, రీసెర్చ్, స్టూడెంట్ సపోర్ట్-స్టూడెంట్ ప్రోగ్రామ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గవర్నెన్స్-లీడర్‌షిప్, ఇనిస్టిట్యూషన్ బెస్ట్ ప్రాక్టీసెస్ అనే అంశాలను పరిశీలించిందన్నారు. ఏయూ ఇంజనీరింగ్ విద్యార్థులకు బోధిస్తున్న గ్రీన్ కెమిస్ట్రీని నాక్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారన్నారు. విద్యార్థులకు టీచింగ్, ఇంటర్న్‌షిప్, ప్లేస్‌మెంట్స్, వసతులు, ఉన్నత విద్యకు మార్గనిర్దేశం-అవకాశాలు పరిశీలించి మెరుగైన మార్కులను నాక్ అందించిందన్నారు. నాడు-నేడు పథకం స్ఫూర్తితో ఏయూలో చారిత్రక, పురాతన భవనాలను పరిరక్షించడం, సంరక్షించడంలో చేసిన కృషిని,మౌళిక వసతులను పూర్తిస్తాయిలో పరిశీలించి మార్కులను అందించారన్నారు. ఇనిస్టిట్యూషనల్ బెస్ట్ ప్రాక్టీసెస్ విభాగంలో ఏయూలో స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్- ఆ హబ్, విద్యార్థులు ఓవరాల్ డెవలప్‌మెంట్‌కి ఉపయుక్తంగా యోగా-క్రీడలు-సైకలాజికల్ కౌన్సెలింగ్ సెంటర్లను పరిశీలించి అత్యుత్తమ మార్కులను అందించారన్నారు.

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు....

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి 2019లో తొలిసారిగా ఏయూకు వచ్చిన సందర్భంలో వేదికపై చెయిర్ ప్రొఫెసర్ల కలిగిఉండటంపై మాట్లాడారని, దాని ప్రాముఖ్యతను వివరించారన్నారు. నాటి సిఎం మాటలను కార్యరూపంలో చూపుతూ ఏయూలో నేడు అమలు చేయడంతో, ఐఓసిఎల్, ఆర్ఐఎస్ఎల్, జి.ఎం.ఆర్ వంటి ప్రముఖ సంస్థలతో పాటు, రెండు విదేశీ సాఫ్ట్‌వేర్ సంస్థలు సైతం చెయిర్ ప్రొఫెసర్‌లను అందించగా మెత్తం 16 చెయిర్ ప్రొఫెసర్లు కలిగి ఉండటం నాక్ కమిటీ ఎంతో ప్రశంసించిందన్నారు. ఏయూని పరిశ్రమలతో అనుసంధానం చేయడం, 16 చెయిర్ ప్రొఫెసర్లను కలిగి ఉండటాన్ని అభినందించారు.ఏయూలో నెలకొల్పిన సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ త్రివిధ దళాలతో చేసుకున్న ఎంఓయూలు, దేశ వ్యాప్తంగా విభిన్న రక్షణ రంగ సంస్థలతో అనుసంధానంగా సైనికుల విద్యోన్నతికి అందిస్తున్న కోర్సులను నాక్ బృందం ఆశ్చర్యం, సంతోషం

వ్యక్తం చేసిందన్నారు.

### శతాబ్ధి ఉత్సవాలకు కొత్త శక్తి....

త్వరలో శతాబ్ధి ఉత్సవాలను జరుపుకోనున్న ఏయూకి నాక్ ర్యాకింగ్ కొత్త శక్తిని అందిస్తుందన్నారు. త్వరలో శతాబ్ది ఉత్సవాలు ప్రారంభం కానున్న సమయంలో ఇటువంటి అత్యుత్తమ స్థానాన్ని ఏయూ సాధించడం అందరికీ ఎంతో సంతోషాన్ని, స్ఫూర్తిని కలిగించిందన్నారు.ఖేలో ఇండియాలో 37.5 కోట్ల నిధులతో క్రీడా వసతుల కల్పనకు ఇటీవల ఆమోదం తెలుపుతూ తమకు ఉత్తర్వులు రావడం జరిగిందన్నారు. జనవరి నెలలో నేషనల్ యూత్ కన్వెన్షన్‌కి ఏయూ ఆతిథ్యం ఇస్తోందన్నారు. నాక్ ర్యాకింగ్ సాధనలో విద్యార్థులు, ఉద్యోగులు, పరిశోధకులు అందరి భాగస్వామ్యం ఉందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా నాక్ సాధన కోసం తీవ్రంగా కృషిచేసామన్నారు. సమిష్టిగా అందరి సహకారంతో దీనిని నేడు సాధించామన్నారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఐక్యూఏసి సమన్వయకర్త ఆచార్య డి.లలిత భాస్కరి,ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్, డీన్‌లు, అధికారులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### విశ్వవిద్యాలయంలో పండుగ వాతావరణం....

ఆంధ్రవిశ్వవిద్యాలయం నాక్ ఏ ప్లస్, ప్లస్ గ్రేడ్‌ని సాధించడం పట్ల ఏయూలో పండుగ వాతావరణం నెలకొంది. వర్సిటీ కళాశాలలు,విభాగాలో వేడుకలు జరుపుకున్నారు. ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. విశ్వవిద్యాలయం ఏ మూలన చూసిన పండుగ వాతావరణం వెల్లివిరిసింది.

## కోస్తాంధ్రలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం: వాతావరణశాఖ

మారి కోస్తాంధ్ర తీరానికి దగ్గరగా వచ్చే అవకాశముందని పేర్కొంది. తదుపరి దిశమార్చుకుని 17న ఒడిశా తీరంవైపు తీవ్రవాయుగుండం కదిలే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. దీని ప్రభావంతో ఈనెల 15, 16 తేదీల్లో కోస్తాంధ్ర, ఒడిశా తీర ప్రాంతాల్లో మోస్తరు నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. కోస్తాంధ్ర తీరంలో మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## మూడోసారి అధికారమిస్తే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

చెందిన ఒక జ్ఞాని దేశంలోని ప్రజలంతా చైనా మొబైల్స్ వాడుతున్నారని చెప్పడం తాను విన్నానని, వీళ్లంతా ఏ ప్రపంచంలో ఉన్నారో తెలియదని, వాస్తవాన్ని చూడలేని వాళ్లని మోదీ విమర్శించారు. మొబైళ్ల తయారీలో భారత్ ప్రపంచ దేశాల్లో రెండో పెద్దదేశమని అన్నారు. ప్రపంచదేశాల్లో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్‌ను త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలుపుతామని అన్నారు. కాగా, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 17న జరుగనుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి.

## నేడు రాష్ట్ర గవర్నర్ అరకులోయ పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

కార్యక్రమాలను అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏస్ సహాయ ప్రాజెక్టు అధికారులు వీఎస్ ప్రభాకర్, ఎం. వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ , ఉపసంచాలకులు ఐ. కొండలరావు.మండల తశీల్దర్ ఎ. వేణుగోపాల్. మ్యూజియం క్యూరేటర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచస్థాయి విద్యకు ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పీట

బాలబాలికలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

మనం మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి చదువు. ఆ దిశగా అడుగులు వేస్తూ, ప్రపంచస్థాయి విద్యకు పెద్దపీట వేస్తూ, ఇంగ్లీష్ మీడియం బోధనను తీసుకువచ్చాం. మన పిల్లలు జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత పెంచాం.

# పుస్తక పఠనంతో జ్ఞాన సంపద సాధ్యం

## – మన పుస్తకాలే జాతీయ సంపద – జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రపంచ దేశాల కంటే మన దేశంలో పుస్తకాలు అధికమని, మన పుస్తకాలే జాతీయ సంపదని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ అభివర్ణించారు. పుస్తక పఠనంతో జ్ఞాన సంపద సాధ్యపడుతుందని, డా. బి.ఆర్.అంబేద్కర్ సైతం పుస్తక పఠనం ద్వారానే భారత రాజ్యాంగ సృష్టి కర్త అయిన సంగతిని ఆమె గుర్తుచేశారు. మంగళ వారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలను వేసి, నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మన గ్రంథాలయాలలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, అయితే వాటిని వినియోగించుకోవడంలో విఫలమవుతున్నామని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ప్రతి ఒక్కరికి పుస్తక పఠనం తప్పనిసరి అని తెలిపారు. సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలంటే జ్ఞాన సంపద అవసరమని, పుస్తక పఠనం ద్వారానే అది సాధ్యపడుతుందని వివరించారు. ప్రపంచ దేశాల్లోని రాజ్యాంగాలను పఠనం చేసిన తదుపరి అంబేద్కర్ సైతం దేశ పరిపాలనకు మూలమైన భారత రాజ్యాంగానికి రూపకల్పన చేశారని స్పష్టం చేశారు. కావున ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని, ఇందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. ప్రతి విద్యార్థి తీరిక సమయంలో తల్లితండ్రులతో కలిసి వారంలో ఒకసారైన గ్రంథాలయాలను సందర్శించి, భావి భారత పౌరులుగా ఎదగాలను ఆమె ఆకాంక్షించారు. స్థానిక కార్పొరేటర్ జె.బిపిన్ కుమార్ జైన్ మాట్లాడుతూ గ్రంథాలయాలు పుస్తక భాండాగారాలని, వాటిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉన్నత విద్యకు పుస్తక పఠనం తప్పనిసరి అని, ఇందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని తెలిపారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంకు సరైన భవనం, వసతులు లేవని కార్యదర్శి తెలిపారని, స్థానిక ప్రభుత్వల భవనంలోకి మార్పు చేసేందుకు, అదే విధంగా కంప్యూటర్, హై స్పీడ్ నెట్ సౌకర్యం కొరకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్.సి.హెచ్. వెంకటరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది నవంబర్ 14 నుండి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. మనిషి తలరాతను మార్చేది గ్రంథాలయాలని, ఇక్కడ అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నేటి తరానికి గ్రంథాలయ విశిష్టతను తెలిపేందుకు దేశం వ్యాప్తంగా వారోత్సవాలు జరుపుకుంటున్నట్లు వివరించారు. 15న పుస్తక ప్రదర్శనల ఏర్పాటు, వ్యాస రచన పోటీలు ఉంటాయన్నారు. 16న గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళ లు, వక్తృత్వ పోటీలు, 17న కవితా దినోత్సవం, సెమినార్లు, రచయితల సందేశాలు,18న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆటలు, పాటలపోటీలు ఉంటాయని తెలిపారు. 19న మహిళా దినోత్సవం, 20న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ ఉప గ్రంథాలయాధికారి పి.వి.నూకరాజు, విశ్రాంత లైబ్రరియన్ పోతురాజు, రాము మాస్టారు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాన్స్ ప్రోగ్రాం 12 వ తేది నుండి ఫిబ్రవరి 28 వరకు




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా.పి.జగదీశ్వర రావు సమక్షంలో డా.రమాదేవి, రాష్ట్ర ప్రోగ్రాం అధికారి, NHM, వారి చేతుల మీదుగా సాన్స్ గోడపత్రికను అవిష్కరించారు.

ఈ సాన్స్ ప్రోగ్రాం పిల్లలలో న్యుమోనియా లక్షణాలు మరియు తీవ్రమైన టువంటి న్యుమోనియా లక్షణములు, దగ్గు, జలుబు ఎక్కువ రావటం, అధిక జ్వరం తో ఉండటం, శ్వాస తీసుకొనే సమయంలో డొక్కలు ఎగురవేయటం మొదలగు లక్షణములు గుర్తించిన వెంటనే దగ్గరలో గల ఆరోగ్య కేంద్రమునకు తీసుకు రావాలని డాక్టర్ సలహాలు పొందాలని తెలియచేసారు.

డా.పి.జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ ఈ సాన్స్ ప్రోగ్రాం ఈ నెల 12 వ తేది నుండి ఫిబ్రవరి 28 వరకు ప్రతీ ఆరోగ్య కేంద్రములోను నిర్వహించడం జరుగుతుందని, ఈ న్యుమోనియా లక్షణములు ఎక్కువ సార్లు శ్వాస తీసుకోవడం, నీరు త్రాగలేకపోవడం, ఆహారం తినలేకపోవడం, శ్వాస తీసుకొనే సమయం లో గురక రావడం, నీరసంగా, మత్తుగా ఉండడం మొదలగు లక్షణములు పిల్లలలో కనిపించిన వెంటనే ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వచ్చి చికిత్స పొందవలెను. తదుపరి డా.ఎస్.జీవనరాణి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వారు మాట్లాడుతూ న్యుమోనియా నుండి రక్షించుకొనుటకు, ముఖ్యంగా చంటి పిల్లలకు పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు పట్టించవలెను. పుట్టిన వెంటనే 6నెలల వరకు తల్లి పాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వవలెను. త్రాగునీటి పాత్రలపై మూతలు పెట్టవలెను, బిడ్డకు ఆహారం వండే ముందు, పెట్టే ముందు, పెట్టిన తరువాత, మల మూత్రములు శుభ్రం చేసిన తరువాత చేతులు శుభ్రంగా కడుగవలెను. చలి కాలంలో పిల్లలకు పూర్తిగా బట్టలతో కప్పి ఉన్న దుస్తులను ధరించవలెను. పిల్లలకు సంపూర్ణ మరియు సమయానుకూలంగా టీకాలు ఇప్పించండి. ఇంట్లో పొగ లేకుండా కిటికీ లను తెరిచి ఉంచండి అని తెలిపారు.

ఈ సమావేశంలో డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, బి.నాగేశ్వర రావు, డెమో, డా.జగదీష్ ప్రసాద్, DSO, మనోరమ, DPHNO, బి.నాగభూషణం, MPHEO మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బరిలో 2,898 మంది అభ్యర్థులు.. ముగిసిన నామినేషన్ల పరిశీలన

చేశారు. నిన్నటి నుంచి నామినేషన్ల పరిశీలన కొనసాగింది. అత్యధికంగా గజ్వేల్‌లో 114 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఆ తర్వాత మేడ్చల్‌లో 67, కామారెడ్డిలో 58, ఎల్బీనగర్‌లో 50, కొడంగల్‌లో 15 మంది, బాల్కొండలో 9 బరిలో ఉండగా.. అత్యల్పంగా నారాయణపేటలో 7 మంది అభ్యర్థులు పోటీలో ఉండనున్నారు.

# పాఠశాల విద్యార్థులకు ఫ్రెండ్స్ వనిత వాకర్స్ క్లబ్ వితరణ





విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : బాలల దినోత్సవం సందర్భంగా పీఎం పాలెం ఫ్రెండ్స్ వనిత వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పీఎం పాలెం మొదట బస్టాప్ వద్ద గల ప్రభుత్వ పాఠశాలలో అధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి ఆధ్వర్యంలో బాల బాలికలకు అవసరమగు స్టీల్ బిందెలు, ప్లేట్లు, గరిటలు అందించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ పిల్లలందరూ చక్కగా చదువుకోవాలని మంచి క్రమశిక్షణతో భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గతంలో పాఠశాలకు అనేక విధాలు సహకారం అందించామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షురాలు జ్యోతి కమల, రాధా రాణి, కోశాధికారి భ్రమరాంబ, నికిత, గంటి లక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం

## భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం : విజయభాను న్యూస్ స్థానిక టి డి పి కార్యాలయం లో మంగళవారం భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెండు పార్టీల ఉమ్మడి కార్యచరణ రూపకల్పన చేస్తూ ఉమ్మడిగా రూపొందించిన మేనిఫెస్టో కరపత్రాలను ప్రదర్శిస్తూ చేయి చేయి కలిపి కలిసికట్టుగా వైఎస్ఆర్సిపి పార్టీని బంగాళాఖాతంలో కలపడానికి సిద్ధమని తెలియజేస్తూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్ భీమిలి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కోట్ని బాలాజీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాసర్ల ప్రసాద్ విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనంద్ బాబు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి రాష్ట్ర పద్మశాలి సాధికార కమిటీ సభ్యులు వానపల్లి సత్య రాష్ట్ర మత్స్యకార సభ్యులు గరికిన ఎల్లయ్య (కింగ్ ) 2 , 3 , 98 వార్డుల కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి గారు గంట అప్పలకొండ పిసిని వరాహ నరసింహం విశాఖ పార్లమెంట్ కార్యదర్శి పిట్ట సురేష్ సోడిపల్లి నారాయణరావు చిలక నర్సింగరావు బోడపూడి దొరబాబు గారు విశాఖ పార్లమెంట్ 4వ వార్డ్ పార్టీ అధ్యక్షులు పాసి నర్సింగ రావు గారు 98 వ వార్డు పార్టీ అధ్యక్షులు పంచదారల శ్రీనివాస్ రావు మారోజు సంజీవ్ కుమార్ కొక్కిరి అప్పన్న సోడిపిల్లి జయశంకర్ సాయి 1,3 వార్డు తెలుగు యువత అధ్యక్షులు గరే సదానంద కనకల అప్పలనాయుడు కంచర్ల కామేష్ జనసేన ముఖ్య నాయకులు ఈ ఎన్ ఎస్ చంద్ర రావు బీవీ కృష్ణయ్య సాకారి శ్రీనివాస్ నాగోతి నర్సి నాయుడు నక్క శ్రీదేవి భువనేశ్వరి ఓమ్మి దేవి దివాకర్ మరియు తెలుగుదేశం జనసేన పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చిన్నారి హనీషా జయవర్ధనీ కు ఘన సత్కారం




విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : కళావేదిక కల్చరల్ & చారిటబుల్ ట్రస్ట్ 30వ వార్షికోత్సము సందర్భముగా డ్రాగన్ ఫిట్ నెస్ సెంటర్లో శిక్షణ పొంది మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ కనపరిచిన పీఎంపాలెం ఆర్ ఎచ్ కాలానికి చెందిన 7 ఏళ్ల పితానీ హనీషా జయవర్ధనీ బాలల దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రం, మెడల్ బహుకరించారు. 2023 లో ఇండియా బుక్ అఫ్ రికార్డ్స్ అలాగే ఆసియ బుక్ అఫ్ రికార్డ్స్ లో సాధించిన ఘనతకు గాను కళావేదిక కల్చరల్ & చారిటబుల్ ట్రస్ట్ వారు ద్వారకానగర్, పౌర గ్రంధాలయంలో నిర్వహించిన కార్యాక్రమంలో ముఖ్య అతిధులుగా జస్టిస్. డి.వి. సోమయాజులు, W.కమల్ బ్రైడ్


పాల్గొని ఈ అవార్డు అందించినట్లు డ్రాగన్ ఫిట్ నెస్ ప్రధాన శిక్షకుడు పెదిరెడ్ల కనకారావు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్దీకరణకు గ్రీన్ సిగ్నల్

జీవో నెంబర్ 114 మేరకు.. అర్హత ఉన్న ఉద్యోగులను టీటీడీలో క్రమబద్ధీకరణ చేస్తామని ఛైర్మన్ భూమన ప్రకటించారు. అలిపిరి గోశాల వద్ద ఈ నెల 23 నుంచి శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. హోమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తామని.. హోమంలో పాల్గొనే భక్తులు రూ.వెయ్యి చెల్లించి టిక్కెట్టు పొందవలసి ఉంటుందని తెలిపారు. టీటీడీ శాశ్వత ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానంగా రూ.14 వేలు అందించాలని.. ఒప్పంద ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం రూ. 6.850 ఇచ్చేందుకు పాలకమండలి అంగీకారం తెలిపిందన్నారు. టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాలు కేటాయించిన వడమాల పేట వద్ద గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.25.67 కోట్లు కేటాయిస్తున్నామని.. ఈ సొమ్మును తిరిగి ఉద్యోగులు నుంచి రీయింబర్స్ చేసుకుంటామని చెప్పారు. టీటీడీలో పని చేసే ప్రతి ఒక్క ఉద్యోగికి ఇంటి స్థలం కేటాయిస్తామని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు.

టీటీడీ పాలకమండలి తీసుకున్న మిగిలిన నిర్ణయాలు ఇలా ఉన్నాయి.. తిరుపతిలోని రామ్ నగర్ క్వార్టర్స్ అభివృద్ధి పనులకు రూ.6.15 కోట్లు కేటాయించారు. ప్రసాదాలు, ముడిసరుకులు నిల్వ ఉంచడానికి రూ.11 కోట్లతో అలిపిరి వద్ద గోడౌన్ల నిర్మాణానికి అంగీకారం తెలిపారు. మంగళం నుంచి రేణిగుంట వరకు రోడ్డు అభివృద్ధి పనులకు రూ.15 కోట్లు కేటాయించారు. ఎంఆర్‌పల్లి జంక్షన్ నుంచి అన్నమయ్య వరకు రోడ్డు అభివృద్ధి పనులకు రూ.4.5 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పుదిపట్ల జంక్షన్ నుంచి వకులమాత ఆలయం వరకు రోడ్డు నిర్మాణంకు రూ.21 కోట్ల పనులకు ఓకే చెప్పారు.

# లక్ష్మీపురం శ్రీ అయ్యప్ప స్వామి సేవాపీఠం లో నేటి నుంచి నిత్య అన్నసమారాధన



భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలీ మండలం,లక్ష్మీపురం గ్రామంలో గల శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం లో బుదవారం నుండి శ్రీ అయ్యప్పస్వామి భక్తులుకు, భవాణీలుకు, శివస్వాములుకు,మరియు ఇతర దీక్షాపరులకు కార్తీకమాసం మొదటి రోజు పర్వదినం నుండి 41 రోజులు శ్రీ అయ్యప్ప స్వామి వారు నిత్యా అన్నసమారాధన (మహనారాయణసేవా) కార్యక్రమం జరుగు తుందని శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం ధరకర్త డా గాడు తాతినానాయుడు గురుస్వామి తెలిపారు అన్నదాతలు,భక్తులు సహాయ సహకారములుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున అయ్యప్పస్వామి దీక్షపరులు,భవాణీలు, శివస్వాములు మరియు ఇతర దీక్షాపరులు ఈ ఆన్నధాన కార్యక్రమంలో పాల్గొని శ్రీ అయ్యప్పస్వామి వారు తీర్ధప్రసాధాలు స్వీకరించవలసినదిగా శ్రీ అయ్యప్పస్వామి సేవాపీఠం ధరకర్త డా: గాడు తాతినానాయుడు తెలిపారు.బుదవారం ఉదయం 5:05 నిమసాలకు గోపూజ కార్యక్రమం, విఘ్నేశ్వరస్వామిపూజా, పాకశాల ప్రవేశం, నిత్య అగ్ని ప్రతిష్ట కార్యక్రమం,తదుపరి ఉదయం 9.15 ని:లకు శ్రీ గణపతి మండల,మండపారాధనపూజా,శ్రీ స్వామి వారికి అభిషేకం, మూలమంత్ర మహాగణపతి హోమంకార్యక్రమం, పూర్ణాహుతి, మంగళ హారతి కార్యక్రమాలు జరుగుతాయని కావున అయ్యప్ప స్వామి భక్తులు అందరూ పై కార్యక్రమంలో పాల్గొనాలని తాతినాయుడు తెలియజేశారు.

# అంగన్వాడి కేంద్రంలో బాలల దినోత్సవం



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం : నియోజకవర్గంలోని పలుచోట్ల అంగన్వాడీ కేంద్రాల్లో సైతం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం ఐసిడిఎస్ సిడిపిఓ మేరీ సువార్త ఆధ్వర్యంలో పలు కేంద్రాల్లో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలోని గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో అంగన్వాడీ కార్యకర్త “రొంగల సత్య” ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ డాక్టర్ బుద్ధ ధనుంజయ రావు హాజరయ్యారు. పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి వారికి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారని సత్య తెలిపారు.

# 17న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

పరవాడ:- మీ ప్రాంత అపరస్మత విద్యుత్ సమస్యలు ఏవైనా ఉన్నట్లయితే, ఆ సమస్యల పరిష్కారం కొరకు నెలకొల్పడిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఈనెల 15వ తేదీన ఉదయం 10:30 గంటలకు కసింకోట డివిజన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించబడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీఈపిడిసిఎల్ సారధ్యంలో పరవాడ సెక్షన్ ఏ ఈ శేష సాయి పేర్కొన్నారు.. ఈ కార్యక్రమానికి సి జి ఆర్ ఎఫ్ ఛైర్మన్ విశ్రాంతి న్యాయమూర్తి బి సత్యనారాయణ అధ్యక్షుడు జరిగే కార్యక్రమంలో వినియోగదారులు ఎటువంటి అపస్మతి విద్యుత్ సమస్యల పరిష్కరించుకోవచ్చు అని మీ ప్రాంతంలో విద్యుత్ సమస్యలు ఉన్నట్లయితే ఆ సమస్యలను ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## నిస్సందేహంగా తిరోగమనమే..

మతాన్ని కేంద్రంగా చేసుకుని పరిపాలిస్తే ఒక దేశం ఏ విధంగా వెనుకబడిపోతుందనేది పాకిస్థాన్‌ను పరిశీలిస్తే అవగతమవుతుంది. మత ప్రాతిపదికన ఏర్పడిన దేశమది. తొలి నుంచీ అనుసరించిన మత ప్రేరిత విధానాల వల్ల పాకిస్థాన్ అన్ని రంగాలలో వెనుకబడి పోయింది. ఇటీవల ఖతర్ పర్యటన నుంచి స్వదేశానికి తిరిగి వెళ్ళిన పాకిస్థాన్ ప్రధాని షహేబాజ్ షరీఫ్ 'తాము 75 ఏళ్ళుగా బిక్షాటన చేస్తున్నట్లు' వాపోయారు!

1947లో స్వతంత్ర దేశంగా ఆవిర్భవించినప్పుడు పాకిస్థాన్‌కు వ్యవసాయమే ప్రధాన ఆదాయవనరు. పాకిస్థాన్ భౌగోళికంగా భారత్ కంటే చిన్న దేశమే అయినప్పటికీ సమృద్ధ జలవనరులు, సారవంతమైన సాగు భూములకు నెలవైన పంజాబ్ కారణాన పాక్ ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉండేవి. అవిభక్త భారత్ విభజన నాటికి ఉన్న 921 ప్రధాన పరిశ్రమలలో కేవలం 34 మాత్రమే పాక్‌కు దక్కాయి. అవి కూడా ప్రధానంగా బెంగాల్‌లోని జనపనార పరిశ్రమలు మాత్రమే. 1950లో పాకిస్థాన్ తలసరి ఆదాయం 1268 డాలర్లు. ఇది అప్పట్లో భారత్ తలసరి ఆదాయం కంటే దాదాపు రెండు రెట్లు అధికం.

అయితే కశ్మీర్‌ను స్వాయత్తం చేసుకోవడమే పాక్ జాతీయ రాజకీయాల ప్రధాన లక్ష్యమయింది. ఆ లక్ష్య సాధనకై భారత్‌కు వ్యతిరేకంగా యుద్ధాలకు తెగబడింది. ఈ యుద్ధాలు, రాజకీయాల వల్ల పౌర, సైనిక పాలకులు పలు విధాల ప్రయోజనాలు పొందారు. అయితే దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యారు. దేశాన్ని అత్యధిక కాలం ఏలిన సైనికాధికారులు ఇస్లామిక్ భావజాలంతో కశ్మీర్‌ను బూచిగా చూపి పంజాబీలు, సింధీలు, బలూచీలు, పఠాన్లు, మహాజీర్లుగా విడిపోయిన దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టారు. అయితే దానితో పాటు దేశ బడ్జెట్ కేటాయింపుల్లో సింహభాగాన్ని రక్షణ శాఖకు దక్కించుకోవడంలో సఫలీకృతులయ్యారు.

సోవియట్ యూనియన్, అమెరికా మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలో పొరుగున ఉన్న అఫ్ఘానిస్థాన్ ఒక పావుగా మారింది. పాక్ సైన్యంలో స్వతహాగా అత్యధికులుగా ఉన్న పఠాన్ల అంశం, అఫ్ఘాన్ లోని పరిణామాలు సహజంగా ఇస్లామాబాద్‌కు అంతర్జాతీయంగా ఒక సముచిత పాత్రను కల్పించాయి. సోవియట్ ఎర్రసేనలను దెబ్బతీయడానికి అమెరికా జిహాద్‌ను ప్రోత్సహించి పాకిస్థాన్‌కు అన్ని రకాలుగా అండగా నిలిచింది. జనరల్ జియా ఉల్ హఖ్ హయాంలో ఈ జిహాద్ ఉగ్రవాదం పరాకాష్ఠకు చేరుకుంది. అమెరికా మద్దతుతో ఇస్లామాబాద్ పాలకులు ఆడింది ఆట పాడింది పాట అయింది. ఇదే సమయంలో పాక్ పాలకులు తాము అనుసరిస్తున్న మత ప్రేరిత భావజాలానికే మరింతగా నిబద్ధమయ్యారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత జిహాద్ నుంచి అమెరికా వైదొలిగినా ఆ భావజాలం మాత్రం అదే విధంగా పాక్ రాజకీయాలు, సమాజంలోనూ దృఢంగా ఉండిపోయింది.

విద్య, మౌలిక వసతుల అభివృద్ధిలోనే కాదు అన్నింటా దేశ పురోగతి క్రమేణా కుంటుపడిపోయింది. విద్యార్థులకు నవీన, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే అంశాల కంటే మధ్య యుగం నాటి ముస్లిం రాజుల యుద్ధాలు వగైరా గూర్చి ఎక్కువగా బోధిస్తారు. నాణ్యమైన విద్యాలేమి కారణాన అక్కడి యువత విదేశీ ఉద్యోగ విపణిలో అవకాశాలను అందుకోలేకపోతోంది. పాకిస్థానీ ప్రవాసుల సంఖ్య 80 లక్షలు కాగా, అదే భారతీయ ప్రవాసుల సంఖ్య ఒక కోటీ 80 లక్షలు (విదేశాలలో పౌరసత్వం కలిగి ఉన్నవారి సంఖ్య దీనికి అదనం). విదేశాలలో భారతీయులు అన్ని రంగాలలో నిపుణులుగా ఉండగా పాకిస్థానీయులు నిమిత్తమాత్ర కార్మికులుగా ఉన్నారు, లేదా చిన్నాచితకా ఉద్యోగాలు చేస్తున్నారు.

అవిభక్త భారత్ విభజన అనంతరం భారతదేశం అనతికాలంలోనే శరవేగంగా పురోగమనం వైపు పయనించగా పాకిస్థాన్ మాత్రం మతమౌఢ్యంలోకి జారిపోయింది. ఈ వాస్తవాన్ని గ్రహించే సరికి పాకిస్థాన్‌కు పుణ్యకాలం దాటిపోయింది. దేశం పూర్తిగా దివాలా తీసి ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలోకి పాకిస్థాన్ దిగజారిపోయింది. తాము 75 ఏళ్ళుగా బిచ్చమడుక్కుంటున్నామన్న ప్రధానమంత్రి షహేబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలో వాస్తవం ఉంది. పాకిస్థాన్‌కు 200 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయం చేయడానికి ఖతర్ ముందుకు వచ్చింది. సౌదీ అరేబియా, కువైత్ దేశాలు కూడ పాక్‌ను అన్ని విధాల ఆదుకోవడానికి ముందుకు వస్తున్నాయి.

ఇస్లాం అధికారిక మతమైన గల్ఫ్ దేశాలు వివేకంతో మతానికి, పరిపాలన మధ్య స్పష్టమైన విభజన రేఖ గీయడం వలన అన్ని రంగాలలో పురోగమిస్తున్నాయి. సామరస్యం, సహనశీలత భారత పుణ్యభూమిలో స్వతస్సిద్ధంగా ఉంది. ఇది ఒక పార్టీ లేదా ప్రభుత్వం చట్టం చేయడంతో వచ్చింది కాదు. వసుధైక కుటుంబంగా తరతరాలుగా అన్ని సమూహాలను మమేకం చేసుకుని ప్రగతిశీలంగా ముందుకు సాగుతోంది. అలాంటి మనం ఇప్పుడు ధార్మిక భావోద్వేగాలను మాత్రమే కేంద్రంగా చేసుకోని రాజకీయాలు నడపడం, పాలన చేయాలనుకోవడం నిస్సందేహంగా తిరోగమనమే..

## విశాఖ శారదాపీఠాన్ని సందర్శించిన రాజశ్యామల ఎంటర్టైన్మెంట్స్ చిత్ర బృందం

- నూతన చిత్రానికి మహేంద్రగిరి వారాహి అని నామకరణం
- స్వరూపానందేంద్ర సమక్షంలో పేరు ప్రకటన



పెందుర్తి **(విజయభాను న్యూస్)** : రాజశ్యామల బ్యానర్పై తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెంబరు 2 సినిమాకి పేరు ఖరారైంది. రాజశ్యామలా అమ్మవారి నిత్య ఉపాసకులు, విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి సమక్షంలో మహేంద్రగిరి వారాహి అనే పేరుతో సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు చిత్ర బృందం మంగళవారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించింది. హీరో సుమంత్, హీరోయిన్ మీనాక్షి, చిత్ర దర్శకులు జాగర్లపూడి సంతోష్, నిర్మాత కాలిపు మధు తదితరులు రాజశ్యామల అమ్మవారి ఆలయంలో పూజలు చేసి, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిసారు. రాజశ్యామల అమ్మవారితో వారాహి అమ్మవారికి ఉన్న అనుబంధం గురించి చిత్ర బృందం స్వాత్మానందేంద్ర స్వామిని అడిగి తెలుసుకుంది. మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమాను రూపొందిస్తున్నామని చిత్ర దర్శకులు జాగర్లపూడి సంతోష్ తెలిపారు. మహేంద్రగిరి వారాహి చిత్రానికి స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్నామని అన్నారు. రాజశ్యామల ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై చిత్ర నిర్మాణం జరుగుతోందని, రాజశ్యామల అమ్మవారు కొలువుదీరిన ఆలయం విశాఖ శారదాపీఠంలోనే ఉన్నందున అమ్మవారి అనుగ్రహం కోసం ఇక్కడకు వచ్చామని అన్నారు. ఈ ఏడాది జూన్ నెలలో షూటింగ్ ప్రారంభమైందని, త్వరలో చిత్ర నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. మహేంద్రగిరి వారాహి చిత్ర ఇతివృత్తాన్ని స్వరూపానందేంద్ర స్వామికి వివరించి ఆశీస్సులు అందుకున్నామని అన్నారు. రాజశ్యామల ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ కింద చిత్రీకరిస్తున్న సినిమాల్లో మహేంద్రగిరి వారాహి రెండవ చిత్రమని నిర్మాత కాలిపు మధు తెలిపారు. రాజశ్యామలని నిత్యం ఉపాసించే తాను అమ్మవారి అనుగ్రహం, పీఠాధిపతుల ఆశీస్సుల కోసం ఇక్కడకు రావడం సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. చిత్రం విజయవంతమైన అనంతరం మళ్ళీ విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శిస్తామని పేర్కొన్నారు. చిత్ర బృందాన్ని పీఠాధిపతులు శాలువాతో సత్కరించారు.

## శబరిమల దేవస్థానం మున్ మేల్ శాంతి విశాఖ రాక

- అయ్యప్ప మహా సంగమం ఏర్పాట్లు పరిశీలన
- 'సుజాత నగర్ లో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : శబరిమల అయ్యప్పస్వామి దేవస్థానం మున్ మేల్ శాంతి ఎంఎన్ రెజ్జి కుమార్ కేరళ నుండి విశాఖపట్నం విచ్చేసిన సంధర్భంగా ఎయిర్ పోర్ట్ లో అయ్యప్ప మహా సంగమం కార్యాచరణ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సంయుక్త నిర్వహణ లో ఈ నెల 24,25,26 తేదీల్లో మద్దిలపాలెం ఏయూ గ్రౌండ్ లో జరగనున్న "అయ్యప్ప మహా సంగమం " కార్యక్రమం కార్య చరణ సన్నాహక పనులు పరిశీలించడానికి రెజ్జి కుమార్ విచ్చేసారు. అలాగే సుజాత నగర్ లో శ్రీ శ్రీ శ్రీ పూర్ణ పుష్కల హరి హర పుత్ర శ్రీ ధర్మ శాస్త్ర దేవస్థానము లో అయ్యప్ప స్వామి వారి మూల విరాట్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు.

మంగళవారం నగరం లో కలిసిన సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే కార్య క్రమాలను పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్ చైర్మన్ డా. పైలా ఆది మోహన్ రెడ్డి వివరించారు.

ప్రధానంగా ఉత్తరాంధ్ర జిల్లాల నుండి అయ్యప్ప భక్తులు వేలాది గా వస్తారని తెలిపారు. కేరళ శబరిమల నుండి ప్రధాన తంత్రి, తంత్రి, మేల్ శాంతి లు మహాసంగమం లో నిర్వహించే విలక్ ఉత్సవం, హెూమాలు, ప్రత్యేక పూజలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప మహా సంగమం కోర్ కమిటీ చైర్మన్ ఎం. క్రిష్ణయ్య, ప్రెసిడెంట్ రుద్ర కోటేశ్వరరావు,వైఎస్సార్ గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి , ట్రస్ట్ ప్రెసిడెంట్ బి. నాగేశ్వరావు , కోర్. వైస్ ప్రెసిడెంట్ ధర్మాల శ్రీనివాస రావు , శ్రీ శ్రీ శ్రీ పూర్ణ పుష్కల సమ్మేత శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవలయం సుజాత నగర్ ధర్మకర్త వాకా శేఖర్ రెడ్డి గురుస్వామి ,మంతా సూర్య ప్రకాష్ , ఎన్. రామ చంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### శ్రమయే దైవం

పల్లె, పేటలు మనవే...
ఏరు, దుక్కులు వనదే...
ఏమిరో... శ్రమించు నోళ్ళు;
పనులకు పోంద్రో...
కాడెద్దులుతోను
గరువును దున్ని
నాగలి పట్టి
సాలును పూసి
పారిన ఏరుకు గూడ
తారెలు తవ్వి తోవ
మీ చెమటే... జలము
మీ శ్రమయే... ఘనము
శ్రమతో కార్మిక-చలి చలి గున్న
శ్రమతో ధార్మిక-మండే యెండలు వున్న
ఎత్తిన బంగీ-దించిన బంగీ
ఓర్మితో శ్రమలే...
కార్ఖాన పనులే...
నలుదిక్కులులోను
నలుమూలలులోను,
శ్రమ పావనమే - కనిపిస్తుంది
ప్రపంచానికే-శ్రమయే మేలనిపిస్తుంది

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

విదియ మ. 1.51 జ్యేష్ఠ రా.తె. 4.08
వ.ఉ. 9.53ల 11.28


బుధవారం
15-11 -2023

a **మేషం:** ప్రేమికుల మధ్య నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న వస్తున్న పనులు పునఃప్రారంభించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. b **వృషభం** : ఆకస్మిక ఖర్చులు ఆందోళన కలిగిస్తాయి. నిరుద్యోగులకు కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. స్త్రీలకు వాహనం నడుపునపుడు మెళకువ అవసరం. ఆడిటర్లకు, అకౌంట్స్ రంగాల వారికి పనిభారం అధికంగా ఉంటుంది. C **మిథునం** : చిన్న తరహా పరిశ్రమలలో వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో రుణ యత్నాలు, చేబదుళ్లు స్వీకరిస్తారు. d **కర్కాటకం** : ప్రణాళికా బద్ధంగా వ్యవహరించి అనుకున్నది సాధిస్తారు. అనుకోకుండా ఏర్పడిన ఒక స్నేహబంధం భవిష్యత్‌లో మీకు మంచే చేస్తుంది. సంతానం విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఖర్చులు సామాన్యం. e **సింహం** : మొండి బాకా యిలు వసూలు కాగలవు. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగనైనా సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు, విలువైన వస్తువులు సమకూర్చు కుంటారు. కుటుంబ విషయాలు, ఆర్థిక లావాదేవీలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. f **కన్య** : నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగు తాయి. అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైన సంతృప్తి కరంగా పూర్తి చేస్తారు. పత్రిక, ప్రైవేటు సంస్థలలో వారికి మార్పులు అను కూలిస్తాయి. g **తుల** : దూర ప్రయాణాలలో మెళకువ అవసరం. తలపెట్టిన పనుల్లో ఒకింత జాప్యం, చికాకు తప్పదు. స్త్రీలు షాపింగ్ వ్యవహారా లలో అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త అవసరం. ఆత్మీయుల నుంచి సహాయాన్ని పొందుతారు. h **వృశ్చికం** : విద్యా ర్థులు అతి కష్టం మీద పై చదువులకు అవకాశం లభిస్తుంది. మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభి వృద్ధి. చేతి వృత్తుల వారికి ఓర్పు, నేర్పు ఎంతో అవసరం. నూతన పరిచయాలు ఏర్పడతాయి. i **ధనుస్సు** : వాహనం నడుపునపుటలో మెళకువ అవసరం. రాజకీయ నాయకులకు పదవి సమస్యలు అధికమవుతాయి. మిత్రుల సహకారంచో ఓ సమస్యను సునాయాసంగా పరిష్కరిస్తారు. కంప్యూటర్ రంగాల వారికి పురోభివృద్ధి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, వాణిజ్య ఒప్పందాల్లో మెళకువ వహించిండి. j **మకరం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాలు గూర్చి తగాదాలు రావచ్చు. దైవ కార్యాలలో పాల్గొంటారు. రావలసిన ధనం చేతికందకపోవడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరగలదు. నిరుద్యో గులకు ఎప్పటి నుంచో వాయిదా పడుతూ వస్తున్న పనులు పునః ప్రారం భించాలనే ఆలోచన స్ఫురిస్తుంది. k **కుంభం** : కీలకమైన వ్యవహారాలలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు అదనపు సంపాదన దిశగా ఆలోచన చేస్తారు. L **మీనం** : కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో క్రమేణా నిలదొక్కుకుంటారు. ప్రముఖులతో ముఖ్య వ్యవహారంపై సంప్రది ంపులు జరుపుతారు. రుణ యత్నాల్లో ఆటంకాలు తొలగిపోతాయి. రావలసిన ధనం చేతికందుతుంది. గృహంలో దైవ కార్యక్రమాలుచేయుట వంటి శుభ పరి ణామాలు ఎదుర్కుంటారు. స్త్రీలకు పనిభారం అధికం.

రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందో ళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు.

## సంకీర్తన

### అదే సుబ్రహ్మణ్యస్వామి మహిమ!



భక్తుల కోరికలను నెరవేర్చడం కోసం సుబ్రహ్మణ్య స్వామి వివిధ ప్రదేశాల్లో అవతరించాడు. అలాంటి విశిష్టమైన క్షేత్రాల్లో ఒకటి అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం 'కోటంక' గ్రామంలో దర్శనమిస్తుంది. ఇక్కడి సుబ్రహ్మణ్య స్వామి మహి మాన్వితుడని భక్తులు విశ్వసిస్తుంటారు. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశాడనీ .. పూర్వం స్వామి సర్ప రూపంలో మహర్షులకు దర్శనమిస్తూ వుండేవాడని చెబుతుంటారు.

ఇక్కడ స్వామివారి సన్నిధిలో పాతాళగంగ వుంది. ఆనాటి నుంచి ఈనాటి వరకూ ఇందులోని నీటి ధార తగ్గకపోవడం విశేషంగా చెప్పుకుంటూ వుంటారు. ఇది స్వామివారి మహిమగా విశ్వసిస్తూ వుంటారు. ఈ నీటిని స్వామివారి అభిషేకానికి ఉపయోగిస్తారు. పాతాళ గంగలోని నీటిని తీర్థంగా స్వీకరించడానికి భక్తులు మరింత ఆసక్తిని చూపుతారు.

ఈ నీటిని తీర్థంగా స్వీకరించడం వలన, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుముఖం పడతాయని అనుభవపూర్వకంగా చెబుతుంటారు. వివాహం విషయంలోను .. సంతాన భాగ్యం విషయంలోను ఆలస్యమవుతున్నప్పుడు, ఈ స్వామిని దర్శించుకుని మనసులో మాట చెప్పుకుంటే ఆ కోరిక నెరవేరుతుందని అంటారు. ఈ క్షేత్రంలో అడుగుపెట్టడం వలన సమస్త దోషాలు తొలగిపోతాయనీ, పుణ్యఫలాలు చేకూరతాయని చెబుతారు. విశేషమైన పర్వదినాల్లో స్వామివారిని దర్శించుకునే భక్తుల సంఖ్య ఎక్కువగా వుంటుంది. ఆహ్లాదకరమైన ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుంది.

### శివలింగారాధన ఫలితం!

పరమశివుడు లింగరూపంలో ఆవిర్భవించి, భక్తులచే పూజాభిషేకాలు అందుకుంటున్నాడు. శివలింగారాధన వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. బంగారం .. వెండి వంటి లోహపదార్థాలతో తయారు చేయబడిన శివలింగాలను, బాణలింగం .. స్పటిక లింగం వంటి వాటితో రూపొందించబడిన శివలింగాలను పూజించడంవలన విశేషమైన ఫలితాలు కలుగుతాయని చెప్పబడుతోంది. మట్టితోను .. వెన్నతోను .. పిండితోను ఇలా వివిధ రకాల పదార్థాలతో తయారుచేయబడిన శివ లింగాలను ఆరాధించడం వలన, పుణ్య రాశి పెరుగుతుంది. మనసులోని కోరికలను బట్టి ఆయా శివలింగ రూపా లను పూజించవలసి వుంటుంది. సాధా రణంగా చాలామంది ఆరోగ్యాన్ని .. ఐశ్వ ర్యాన్ని కోరుకోవడం జరుగుతూ వుంటుంది. ఆనందకరమైన జీవితాన్ని గడపడానికి ఐశ్వర్యం .. ఆరోగ్యం రెండూ అవసరమే. అందువలన వాటిని కోరుకోవడం జరుగుతూ వుంటుంది.'పటిక బెల్లం'తో తయారు చేయబడిన శివలింగాన్ని పూజించడం వలన, ఆరోగ్యం కలుగుతుందని చెప్పబడుతోంది. ఇక ఐశ్వర్యాన్ని కోరుకునేవారు 'కపిల గోవు' పేడతో చేసిన శివలింగాన్ని ఆరాధించవలసి ఉంటుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ శివలింగాలను పూజించడం వలన, ఆశించిన ఫలితం తప్పక లభిస్తుందని స్పష్టం చేయబడుతోంది.



# వ్యవసాయ వృద్ధిరేటులో దేశంలోనే 6 వ స్థానంలో ఏపీ

స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2021-22 లో జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏకంగా 6వ స్థానానికి ఏగబాకిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలన్నప్రశ్నకు ఇదో సమాధానమని అన్నారు.

**బీజేపీ అభ్యర్థికి పురందేశ్వరి ఓటు వేయలేదా ?....**

కారంచేడు 145వ పోలింగ్ బూత్ లో బీజేపీకి పడిన 6 ఓట్లలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఓటు ఉందా అన్న అనుమానం వ్యక్తమవుతోందని ఆమె పార్టీకే చెందిన అభ్యర్థికి పురందేశ్వరి ఓటు వేయలేదేమోనని అనిపిస్తోందని అన్నారు. బావ పక్షాన పక్షపాతి కావడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆమెకు కంటగింపు అయిపోయిందని అన్నారు. బీజేపీ లాంటి సిద్ధాంతం ఉన్న పార్టీలో సిద్ధాంతాలు గాలికొదిలేసి ఆమె ఎన్ని రోజులు ఉంటారని ప్రశ్నించారు. గట్టిగా మాట్లాడితే తన ఓటు అక్కడ లేదని, వైజాగ్ లోనో రాజంపేటలోనో ఉండిపోయిందని అబద్దాలు చెప్పి తప్పించుకోగల నేర్పరి పురందేశ్వరి అని అన్నారు.

**బాలలే దేశ భవిత.....**

బాలలే దేశానికి భవిష్యత్తు అని విజయసాయి రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బాలల ఉజ్వల భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహర్నిశలూ శ్రమిస్తున్నారని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించారని, విద్యార్థులు నమోదు శాతం పెంచారని, బలమైన ఆహారం అందిస్తున్నారని, లెర్నింగ్ మెథడ్స్ బలోపేతం చేయడంతో పాటు అనేక చర్యలు చేపట్టారని విజయసాయి రెడ్డి తెలిపారు.

# తలవ్రాత మార్చేది అక్షరం

## జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సువ్వారి సువర్ణ

శ్రీకాకుళం, నవంబర్,14: తలవ్రాత మార్చేది అక్షరం అని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు సువ్వారి సువర్ణ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నవంబర్ 14 నుండి 20 వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశమంతా పిల్లలు దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. గౌరవ ముఖ్యమంత్రి విద్య యొక్క ప్రముఖ్యత గుర్తించి ప్రతి ఒక్కరికి విద్య అవసరమని పలు పథకాలు అందజేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో గ్రంథాలయం అవసరమని గుర్తించారన్నారు. బాలల కోసం గ్రంథాలయ వారోత్సవాలు జరపడం మంచి శుభ పరిణామన్నారు. వారోత్సవాలు చదువుకోడానికి అలవాటు పడేందుకు ఏర్పాటు చేసినట్లు వివరించారు. మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు పిల్లలు అంటే ఎంతో ప్రేమాభిమానమన్నారు. మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 134వ జయంతి సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మనిషి తలరాత మార్చేది అక్షరం అన్నారు. గ్రంథాలయాలలో అందరికి అందుబాటులో అన్ని పుస్తకాలు ఉంటాయన్నారు. నేటి తరానికి గ్రంథాలయ విశిష్టతను తెలిపేందుకు వారోత్సవాలు జరుపుకుంటున్నట్లు వివరించారు. మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పిల్లలు పట్ల తమ ప్రేమాభిమానం చూపించినట్లు పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయవలసినదిగా కోరారు.

గ్రంథాలయ కార్యదర్శి బుర్రి కుమార్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని కేటాయించుకొని గ్రంథాలయని రావాలని తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు.

వారోత్సవ కార్యక్రమాలు

14వ తేదీన గ్రంధాలయ ప్రారంభ వేడుకలు బాలలు దినోత్సవం,

15న పుస్తక ప్రదర్శనల ఏర్పాటు, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత,

16న గ్రంధాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ యస్.ఆర్. రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, తదితర వారిని స్మరించుట,

17న కవితా దినోత్సవం, సెమినార్లు, రచయితల సందేశాలు,

18న పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, క్రీడల పోటీలు ఉంటాయన్నారు.

19న మహిళా దినోత్సవం, ఇందిరా గాంధీ జయంతి కార్యక్రమాలు.

20న అక్షరాస్యతా దినోత్సవం, జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయని వివరించారు.

అంతకు ముందు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పఠానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో ముందుగా జ్యోతి వెలిగించి, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రతినిధి వైయస్సార్సీపీ నాయకులు సువ్వారి సత్యనారాయణ (ఢిల్లీ ),డాక్టర్ సోమేశ్వరరావు, డా.ఇ.ఎస్.సంపత్ కుమార్, ఉప గ్రంధాలయ అధికారి వి.వి.ఎస్.శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్‌లో క్రిస్మస్ కేక్ తయారీ ప్రారంభం

## వార్షిక ఆచారం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసిన ప్రిన్సిపాల్ కె.వి రమణ




విశాఖపట్నం (విజయభాను న్యూస్): నగర పరిధిలోని రూరల్ తహసిల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ రాబోయే క్రిస్మస్ పండుగలకు సన్నాహకంగా మంగళవారం తన వార్షిక పండ్ల మిక్సింగ్ వేడుకను నిర్వహించింది. ఈ సాంప్రదాయ కార్యక్రమంలో 14 ప్రీమియం డ్రై ఫ్రూట్స్ మరియు గింజలను ఒక నెల మొత్తం మద్యంలో నానబెట్టడం జరిగింది. సుసంపన్నమైన పండ్లు ఇన్స్టిట్యూట్ యొక్క ప్రత్యేక కేకులు క్రిస్మస్ కేక్‌లను రూపొందించడానికి కీలకమైన పదార్థాలుగా పనిచేస్తాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కేవీ రమణ ఈ వార్షిక ఆచారం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ పాకశాస్త్ర శ్రేష్ఠత యొక్క ఉన్నత ప్రమాణాలను నిర్వహించడంలో నిబద్ధతను నొక్కిచెప్పారు. రుచికరమైన రుచి మరియు నాణ్యతకు పేరుగాంచిన క్రిస్మస్ కేక్‌లు కిలోగ్రాము రూ.750 సరసమైన ధరకు ప్రజలకు అందుబాటులో ఉంచబడతాయి. రెండు రోజుల ముందస్తు నోటీసుతో ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో క్రిస్మస్ కేక్‌లను ఆర్డర్ చేయవచ్చు. కస్టమర్‌లు తమ ఆర్డర్ చేసిన కేక్‌లను ఇన్‌స్టిట్యూట్ నుండి వ్యక్తిగతంగా సేకరించాల్సి ఉంటుంది. ఫ్రూట్ మిక్సింగ్ వేడుకలో విద్యార్థులు, ప్రిన్సిపాల్ కెవి రమణ, ఫ్యాకల్టీ సభ్యులు పార్థసారథి, రవి, మరియు కుముదిని, అలాగే సతివాడ శంకర్ వంటి ప్రముఖ ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్ పూర్వ విద్యార్థులు సహా పలువురు హాజరైన వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. వార్తాపత్రికల విలేఖరులతో సహా స్థానిక మీడియా ప్రతినిధులు కూడా వేడుకలో పాల్గొన్నారు, ఈవెంట్ యొక్క పండుగ స్ఫూర్తిని జోడించారు. ఈ సహకార ప్రయత్నం ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో హాలిడే సీజన్‌ను ప్రారంభించడమే కాకుండా సమాజానికి అసాధారణమైన పాకశాస్త్ర అనుభవాలను అందించాలనే దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. మరింత సమాచారం లేదా మీడియా విచారణల కోసం, దయచేసి సంప్రదించండి. fcivzg@gmail.com, ల్యాండ్‌లైన్ నంబర్-0891-6677437

# అచ్యుతాపురంలో జనసేన , టీడీపీల పొత్తు కుదిరింది



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ఆత్మీయ సమావేశం మంగళవారం అచ్యుతాపురంలో గల ఎస్ కే ఆర్ రెసిడెన్సి నందు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ,ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయ్ కుమార్ , ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంతో జనసేన , టీడీపీల పొత్తు కుదిరింది . ఇరు పార్టీల అధిష్టానాలు కలిసి నిర్ణయించినటువంటి ఉమ్మడి కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని , అధికార పార్టీ వైఫల్యాలను , ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలన్నారు . మండలాల్లోని గ్రామాల్లోని రెండు పార్టీలు కలిసి కమిటీ వేసుకుని కలిసి పనిచేయాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు . సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఏ కార్యక్రమమైనా ఇరు పార్టీలు చర్చించుకుని కలిసికట్టుగా నిర్వహించి ఉమ్మడి అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు . ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రాక్షస పాలనను ఇరు పార్టీలు కలిసి ఇంటికి పంపిస్తాయని ఎలమంచిలి నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కోరారు . సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు చలపతిరావు , మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు లాలం భవాని భాస్కర్ , అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్ , ఇరు పార్టీల ముఖ్య నాయకులు , అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# బలిఘట్టంలో పశు విజ్ఞాన బడి

## పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ వి రాంబాబు



అనకాపల్లి జిల్లా నర్సీపట్నం : మండలం లో బలి ఘట్టం లో మంగళవారం ఉదయం నర్సీపట్నం పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా వి రాంబాబు ఆధ్వర్యంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 8 పశు వులకు వైద్య సేవలు అందించారు. అందులో 3గర్భ కోశ వ్యాధులుకు సంబందించి, 4 పశువులకు సాదారణ చికిత్స,10 దూడలకు నట్టల నివారణ మందులు అందించి నట్లు, 16 మంది పాడి రైతులకు లబ్ధి చేకూరినట్లు తెలియజేశారు. గ్రామం లోని పశు వులకు నర్సీపట్నం లోని నియోజక వర్గ స్థాయి లేబ్రేటరీ సిబ్బంది సహకారం తో రక్త మరియు పేడ పరీక్షలు నిర్వహించారు. పాడి రైతులకు దూడ పెయ్యలలో మరణాలు నివారణ, 75 శాతం సబ్సిడీ పై కాకి జొన్న, అలసంద గడ్డి విత్తనాల లభ్యత, 500 రూపాయలకి లింగ నిర్ధారిత వీర్యం, డా. వై యస్ ఆర్ సంచార పశు ఆరోగ్య సేవల గురించి పాడి రైతులందరికీ అవగాహన కల్పించడమైనది. అజోల్లా పెంపకం వల్ల కలిగే ఉపయోగాలను రైతులకు వివరించారు. పాలలో వెన్న శాతం పెరిగి పాల దిగుబడి పెరుగుతుందని వివరించారు. పాడి పశువులు తీవ్ర అనా రోగ్యానికి గురైనపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1962 కి ఫోన్ చేసిన వెంటనే పశువుల అంబులెన్స్ పశువు ఉన్న ప్రాంతానికి వెళ్ళి వైద్య సేవలు అందించే సౌకర్యాన్ని పాడి రైతులందరు వినియోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర రాము, గంగాధర్, లోవరాజు పశు వైద్య సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



రాజాం(విజయభాను న్యూస్) : స్థానిక శాఖ గ్రంథాలయంలో మంగళవార 56వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి వై అమర్నాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పుస్తకాలను చదవడం నేర్చుకోవాలని సూచించారు. పుస్తకాలు చదివే ఎంతోమంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని గుర్తుచేశారు. పుస్తకాలు చదవడం వల్ల ఎంతో విజ్ఞానం కలుగుతుందని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం, దానిని సాధించేందుకు క్రమశిక్షణతో కృషి చేయాలని హితవు పలికారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. గ్రంథాలయ సిబ్బంది రవణమ్మ, డోలపేట బీడీసి నిర్వాహకులు జగదీశ్వరరావు గారు , గ్రంధ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు.

# సిపిఐ 30 గంటల దీక్ష జయప్రదం చేయండి

## – సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు
## – గోడ పత్రిక ఆవిష్కరణ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కృష్ణా జలాల పునః పంపిణీపై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గజిట్ నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలని, రాష్ట్రంలో కరువు పీడిత మండలాలను తక్షణమే. ప్రకటించి యుద్ధప్రాతి పదికన సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు డిమాండ్ చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయిన ప్రాంతాలను కరువు మండలాలుగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని, కృష్ణ జలాల పునః పంపిణీపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నోటిఫికేషన్ రద్దు కోరుతూ నవంబరు 20, 21వ తేదీల్లో విజయవాడలో సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన 30 గంటల నిరసన దీక్ష విజయవంతం కోరుతూ విశాఖలో మంగళవారం గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811 టిఎంసిలు కేటాయించగా, విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ కు 512 టిఎంసిలు, తెలంగాణ కు 299 టిఎంసిలు కేటాయించిందని గుర్తుచేశారు. మిగులు జలాలపై వివాదం సుప్రీం కోర్టులో కేసు నడుస్తుండగా మోడీ ప్రభుత్వం కృష్ణా జలాలపై నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణమని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో లబ్ది పొందేందుకే బిజెపి రాయలసీమ ప్రయోజనాలను పణంగా పెట్టి కుట్రపూరితంగా నోటిఫికేషన్ విడుదల చేసిందని పైడిరాజు విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ విమల, కె సత్యాంజనేయ, జి ఎస్ జె అచ్యుతరావు, జి రాంబాబు, ఆర్ శ్రీనివాసరావు, ఎం మన్మధరావు, నాయకులు ఎన్ నాగభూషణం, ఎం శ్రీనివాసరావు, బి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు యాత్ర పై సమీక్ష




రాజాం (విజయాభాను న్యూస్) : ఈనెల 16వ తేదీన రాజాం నియోజకవర్గంలో సామాజిక సాధికార బస్సు యాత్ర ను విజయవంతం చేయాలని కార్యకర్తలకు రాజాం నియోజకవర్గ శాసనసభ్యులు కంబాల జోగులు పిలుపునిచ్చారు. మంగళవారం రాజాంలో వైఎస్ఆర్సీపీ కార్యాలయం వద్ద రాజాం మున్సిపాల్టీకి చెందిన నేతలతో సమీక్షించారు. సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఈకార్యక్రమంలో పాల్గొనేలా చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, పొట్నూరు లక్ష్మణరావు, శాసపు వేణుగోపాలనాయుడు, తిరుమలరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాల- 2 లో ఘనంగా

# అంతర్జాతీయ బాలల దినోత్సవం

అల్లూరి జిల్లా: అనంతగిరి, అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి మండల కేంద్రంలోని అనంతగిరి టి. డబ్ల్యూ. జి. ఏ. హెచ్. బాలికల 2 హైస్కూల్లో అంతర్జాతీయ బాలల దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికల దినోత్సవం జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా జరుపుకోవడం బాల బాలికలకు ఒక పండుగ లాంటిదని తెలిపారు. సమాజంలో పెద్దవారితో పాటు సమానంగా ఆలోచనలు చేసి విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు తోడ్పాటు ఎంతైనా ఉందని అందుకోసం ఐక్యరాజ్యసమితిలో ఎన్నో చర్చలు జరిపి బాలలకు 54 హక్కులు కల్పించగా అందులో ప్రధానంగా జీవించే హక్కు, రక్షణ పొందేహక్కు, అభివృద్ధి చెందేహక్కు, భాగస్వామ్యపు హక్కు, ఈ హక్కులను ఎవరూ కూడా అతిక్రమించకుండా బాలబాలికలకు చేయూత చేయాలని బాలలు తీసుకుంటున్నటువంటి మంచి నిర్ణయాలకు పెద్దలుగా వారి నిర్ణయాలను గౌరవించాలని బాలల సంక్షేమం కొరకు ప్రతి ఒక్కరు కూడా బాటలు వేయాలని బాలలు కూడా వారి యొక్క సమస్యలు వారి యొక్క అభివృద్ధి ఇటువంటి సమావేశాల్లో తెలియజేస్తూ ముందుకు నడవాలని విద్యార్థులు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ వారి యొక్క ప్రతిభను చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేచర్ సంస్థ సిబ్బంది గౌరీ శంకర్ పట్నాయక్, పాఠశాల సిబ్బంది హాజరయ్యారు.

# లివర్ చెడిపోయేందుకు ముఖ్య కారణాలివే..!




మన శరీరంలో లివర్ అత్యంత పెద్దదైన అవయవం. ఇది చేసే పనులు ఎంతో ముఖ్యమైనవి. మనం తిన్న ఆహారాన్ని జీర?ం చేయాలన్నా, శరీరానికి శక్తి సరిగ్గా అందాలన్నా, విష పదార్థాలు బయటికి వెళ్లాలన్నా లివర్ ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తుంది. అయితే నేటి తరుణంలో మనం తింటున్న అనేక ఆహార పదార్థాలు, పలు వ్యాధులు, అలవాట్లు లివర్ చెడిపోవడానికి కారణమవుతున్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. చక్కెర లేదా తీపి అధికంగా ఉన్న ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కాలేయం దెబ్బ తింటుంది. చక్కెరను అతిగా తింటే అది శరీరానికి ఉపయోగం కాదు సరికదా, అది మొత్తం లివర్‌లోనే పేరుకుపోయి కొవ్వుగా మారుతుంది. దీంతో కొంత కాలానికి లివర్ పనితీరు మందగించి అది చెడిపోతుంది.

2. నేటి తరుణంలో ఆహార పదార్థాలను రుచిగా అందించడానికి వాటిలో మోనోసోడియం గ్లుటమేట్ అనే పదార్థాన్ని ఎక్కువగా కలుపుతున్నారు. దీంతో ఈ పదార్థం ఉన్న ఆహారాన్ని తిన్నప్పుడు అది మన శరీరంలోకి ఎక్కువగా చేరుతోంది. దీని ప్రభావం ఎక్కువగా పడడంతో లివర్ చెడిపోతోంది.

3. విటమిన్ ఎ ఉన్న ఆహారం తీసుకుంటే కంటి సంబంధ సమస్యలు ఉండవని అందరికీ తెలిసిందే. అయితే ఈ విటమిన్ శరీరంలో మోతాదుకు మించినా దాని ప్రభావం లివర్‌పై పడుతుందట. దీంతో లివర్ ఆరోగ్యం నాశనమవుతుందట.

4. కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల కూడా కాలేయం త్వరగా చెడి పోతుంది. కూల్ డ్రింక్స్ లో ఉండే పదార్థాలు కాలేయాన్ని పని చేయకుండా చేస్తాయి.

5. ఉప్పు ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ద్రవాల శాతం అధికంగా పెరుగుతుంది. దాంతో కాలేయ సంబంధిత వ్యాధులు వస్తాయి. ఉప్పువల్ల రక్తపోటు కూడా వస్తుందనే విషయం తెలిసిందే.

6. చిప్స్ వంటి ఆహార పదార్థాలను ఎక్కువగా తిన్నా వాటిలో ఉండే విషపూరితమైన పదార్థాలు లివర్ ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి వాటికి కూడా దూరంగా ఉండడం మంచిది.

7. అధిక బరువు ఉన్నవారు కూడా లివర్ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. శరీరంలో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతే ఫ్యాటీ లివర్ డిసీజ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. కొన్ని సందరాల్లో లివర్ ఫెయిల్ అవుతుంది కూడా.

8. డయాబెటిస్ సమస్యతో బాధపడే వారికి లివర్ వ్యాధులు వచ్చే అవకాశం 50 శాతం వరకు ఉంటుంది.

9. ఉప్పు ఎక్కువగా తింటే దాంతో బీపీ పెరిగి అది ఫ్యాటీ లివర్ వ్యాధికి దారి తీస్తుంది. కనుక ఉప్పును చాలా తక్కువగా తినడం మంచిది.

10. యాంటీ డిప్రెస్సెంట్స్, మూడ్ స్టెబిలైజర్స్, కార్టికోస్టెరాయిడ్స్, పెయిన్ రిలీవర్స్ వంటి పలు రకాల మెడిసిన్‌లను దీర్ఘ కాలం వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది. డాక్టర్ల సిఫారసు లేకుండా సొంతంగా మందులను వాడినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

11. క్యాన్సర్ చికిత్స కోసం చేసే కీమోథెరపీ వల్ల కూడా లివర్ చెడిపోతుంది.

12. హెపటైటిస్ ఎ, బి, సి వంటి వ్యాధులు వచ్చినప్పుడు సరైన సమయంలో స్పందించి చికిత్స చేయించుకోకపోయినా లివర్ ఆరోగ్యం దెబ్బ తింటుంది.

13. పేగుల్లో ఇన్‌ఫెక్షన్లు ఏర్పడి అవి తీవ్రతరమైనా లివర్ చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది.

14. క్రిమి సంహారక మందులను వాడి పండించిన కూరగాయలు, పండ్లను తింటే వాటితో ఆ మందులు కూడా మన శరీరంలోకి వెళ్తాయి. అప్పుడు ఆ మందులు లివర్‌పై ప్రభావం చూపిస్తాయి.



# ఆరోగ్యం

# కళ్లకు వ్యాయామం తప్పనిసరి



**రోజంతా** ఆఫీసులో కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయడం, ఇంటికి వచ్చాక టీవీకి అతుక్కుపోవడం లేదా ల్యాప్‌టాప్ ముందుకు కూర్చునే వారి సంఖ్య ఎక్కువే. అయితే ఈ విధంగా గంటల తరబడి కంప్యూటర్లు, టీవీల ముందు కూర్చోవడం వలన చిన్న వయసులోనే కళ్ల సమస్యలు ఏర్పడతాయి. కంప్యూటర్ నుంచి వెలువడే పవర్ వలన కళ్ల చూపు మందగించే ప్రమాదం ఉంది. కనుక కళ్ల కోసం కొంత టైమ్ కేటాయించాలి. కళ్ల సమస్యలు దరిచేరకుండా ఉండాలంటే కళ్లకు అప్పుడప్పుడు కాస్తంత విశ్రాంతిని ఇస్తూ, చిన్న పాట వ్యాయామాలు చేయడం మంచిది. అవి ఎలా చేయాలో మీ కోసం. రెండు అరచేతుల్ని కలిపి రుద్దితే కొన్ని నిమిషాలకు వేడెక్కుతాయి. వాటిని కళ్లపై ఉంచండి. ఇలా చేస్తున్నప్పుడు కళ్లు తెరవకూడదు. కళ్లపై వెలుతురు పడకూడదు. ఇలా రోజులో కుదిరినప్పుడల్లా చేసి చూడండి. కళ్లకు హాయిగా అనిపిస్తుంది.

కంప్యూటరుపై పనిచేసే వారిలో చాలా మంచి కనీసం రెండు నిమిషాలు కూడా కళ్లు మూసి తెరవరు. దాంతో కళ్లు అలసిపోతుంటాయి. ఇలాంటి వారు తరచూ కనురెప్పల్ని మూసి తెరవడం ఓ అలవాటుగా మార్చుకోవాలి. ఇలా ఎన్ని ఎక్కువ సార్లు చేస్తే అంత మంచిది.

కంప్యూటరు ఎదురుగా కూర్చుని పనిచేసే వారు దూరంగా ఉండేవి చూడటంలో ఇబ్బందిపడతారు. దాన్ని అధిగమించాలంటే ప్రతి అర గంటకోసారి ఐదు సెకన్లు దూరంగా ఉండే వస్తువుల్ని చూడాలి. ఇది కళ్లకెంతో మేలు చేస్తుంది. ఇక కళ్లు బాగా అలసిపోయినట్లు అనిపిస్తుంటే, కాసిని నీళ్లు జిలకరించుకోండి. లేదా చన్నీళ్లతో కళ్లను తుడుచుకోండి. దీన్ని కళ్లపై ఉన్న ఒత్తిడిపోయి తాజాగా మారతాయి.

సౌకర్యంగా కూర్చుని చేతి బొటనవేలిని కంటికెదురుగా పెట్టుకుని దాన్న చూడాలి. తరువాత వేలిని దూరంగా ఉంచి మళ్లీ దృష్టిని దానిపై నిలపాలి. ఇలా కొన్ని నిమిషాలు చేస్తే కళ్లకు విశ్రాంతి లభిస్తుంది.

ఈ విధంగా చేయడం వలన కళ్ల చూపు సమస్యలు దరిచేరవని వైద్య నిపుణులు తేల్చి చెబుతున్నారు.

# క్యారెట్ వల్ల పొందే అదనపు ప్రయోజనాలు

**రోజూ** మనం తీసుకునే కూరగాయలలో ఎన్నో విటమిన్లు మన శరీరానికి లభిస్తున్నం దువల్లే మనం ఆరోగ్యంగా ఉండ గల్గుతున్నాం. ముఖ్యంగా చెప్పాలంటే వాటిలో క్యారె ట్‌ను మించింది మరొకటి లేదు. క్యారెట్‌లో ఎన్నో విటమిన్లతోపాటు మన జీవనాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్షణాలు పుష్కలంగా వున్నాయి. విటమిన్లు, ఖనిజాలు రెండింటి ఉత్తమ సమతౌల్యంగల కూరగాయ క్యారెట్. తాజా క్యారెట్‌లో మనశరీరానికి అత్యంత ముఖ్యంగా కావలసిన 12 ఖనిజ లవణాల సమతౌల్యాన్ని మనం ఇందులో చూడగలం. మితంగా ఉపయోగపడే పరిమాణములో క్యారెట్ విటమిన్ బి.సి.జి లను ఇస్తూ శరీరానికి అవసరమైన పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, సోడియం, మాంగనీస్, సిలికాన్, అయోడిన్ లతో పాటు సల్ఫర్, భాస్వరం, క్లోరిన్ వంటి ఖనిజాలను సరఫరా చేస్తుంది. అతి ఉత్తమమైన, సహజమైన కాల్షియం (సున్నం) చక్కటి సమతౌల్యాన్ని అద్భుతంగా ఇది ఇవ్వగలద. క్యారెట్ ప్రయోజనాలు మహిళ కంటే, పురుషులకే ఎక్కువగా ఉన్నాయడంలో ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే పురుషులు, రోజూ ఒక ఆపిల్ తినడం కంటే ఒక క్యారెట్ తినడం వల్ల గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు అంటారు.

పురుషులుతీసుకొనే ఆహారాల్లో మార్కెట్లో ఉండే అన్ని వెజిటేబుల్స్ లో కంటే క్యారెట్స్ లో అనేక ఆరోగ్యప్రయోజనాలున్నాయి. ఆ ప్రయోజనాలేంటని మనకు ఆశ్చర్యం కలగవచ్చు?క్యారెట్ లోని బీటాకెరోటిన్ స్త్రీలకు మాత్రమే కాదు, పురుషులకు కూడా అధిక ప్రయోజనాలను అంధిస్తుంది. ఆహారనిపుణల ప్రకారం, ఈహెల్తీ వింటర్ వెజిటేబుల్ ను కనీసం వారంలో రెండు సార్లు తీసుకోవాలని అంటున్నారు.

ఈ వింటర్లో ఎదురయ్యే అన్ని ఆరోగ్య సమస్యలను దూరంగా ఉంచే శక్తి సామర్థ్యం క్యారెట్స్ లో పుష్కలంగా ఉంది. క్యారెట్స్‌ను ముఖ్యంగా పురుషుల డైట్ లిస్ లో చేర్చుకోవడానికి ప్రధాన కారణాలేమిటి, వాటి ఆరోగ్యప్రయోజనాలేంటి అన్న విషయాన్ని తెలుసుకోండి. ప్రతి రోజూ క్యారెట్స్ ను తీసుకోవడం వల్ల పురుషులకు కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ ఉన్నాయి. ముఖ్యంగా, 30 ఏళ్ళ వయస్సు దాటిన పురుషులు వారి రెగ్యులర్ డైట్ లో క్యారెట్ ను తప్పనిసరిగా చేర్చుకోవాలి. కాబట్టి, పురుషులు డైట్‌లో క్యారెట్స్ తప్పనిసరి తీసుకోవాలి.

**వీర్యకణాలను మెరుగుపరుస్తుంది:** ఆరోగ్యనిపుణుల ప్రకారం క్యారెట్ లోని అనేక విటమిన్లు, మినరల్స్, కెరోటినాయిడ్స్ పురుషుల్లో వీర్యకణాల క్వాలిటీని మెరుగుపరచడానికి సహాయపడుతం దిని చెబుతున్నారు. కాబట్టి, ఫ్యామిలీ కోసం ప్రయత్నించే వారు వారానికొకసారి క్యారెట్స్ జ్యూస్‌ను తీసుకోవాలి.

**జీర్ణక్రియ:** క్యారెట్స్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది . పురుషులు ఎవరైతే, జీర్ణక్రియ సమస్యలతో బాధపడుతు న్నారో వారు, వారి రెగ్యులర్ ఆహారంలో రోజుకు రెండు సార్లు క్యారెట్స్ ను జోడించండి.

**స్టొమక్ డిజార్డర్:** పురుషులకు క్యారెట్స్ చాలా ఆరోగ్యకరం. పురుషుల్లో వచ్చే అన్నిరకాల డిజార్డర్స్ ను క్యారెట్స్ నివారిస్తుంది. పురుషుల్లో గ్యాస్ట్రిక్ సమస్యను చాలా తేలికగా నివారిస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గించుటకు:** పురుషులకు క్యారెట్ యొక్క బెస్ట్ బెనిఫిట్, వారిలో కొలెస్ట్రాల్ ను తగ్గించాడానికి సహాపడుతుంది. ప్రతి రోజూ డిన్నర్ తర్వాత ఒక గ్లాస్ క్యారెట్ జ్యూస్ ను తీసుకోండి.

**కళ్ళ ఆరోగ్యానికి :** పురుషులకు ఈ వింటర్ వెజిటేబుల్ యొక్క ముఖ్య ప్రయోజన కంటిచూపును మెరుగుపరుస్తుంది. కంటిచూపును మెరుగుపచడంతో పాటు దీర్ఘకాలిక చూపును మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యానికి :** గుండెను ఆరోగ్యంగా ఉంచి, గుండె వ్యాధులు రాకుండా కాపాడుతుంది. యారెట్ గుండెకు సంబంధించిన వ్యాధులను దూరం చేస్తుంది. గుండెల్లో మంటగా ఉంటే క్యారెట్‌ను ఉడకబెట్టండి. దానిని చల్లార్చిన తర్వాత ఒక కప్పు రసంలో ఒక చెంచా తేనెను కలిపి సేవించండి. దీంతో గుండెల్లో మంటగా ఉంటే అది మటుమాయం అవుతుంది.

**దంత సంరక్షణకు:** క్యారెట్ల జ్యూస్ వల్లా, క్యారెట్‌ను పచ్చిగా అలాగే తినడం వల్లా నోటి అల్సర్ నివారణ సాధ్య మవుతుంది. క్యారెట్, టమోటా, బత్తాయి పండ్ల రసాలను సమపాళ్ళలో తీసుకుని రెండు నెలల పాటు క్రమం తప్పకుండా వాడి నట్లయితే, నోటి అల్సర్‌నున పూర్తిగా నివారించవచ్చు.

**వ్యాధినిరోధక శక్తి పెంపునకు:** క్యారెట్‌లో రక్తహీనతను పోగొట్టే గుణం ఉంది. రక్తహీనతకు కూడా క్యారెట్ దివ్య ఔషధంగా పనిచేస్తుంది. అధిక పోషక విలువలుండటం వల్ల క్యారెట్‌లో రోగ నిరోధక శక్తి కూడా అధికంగానే ఉంటుంది. ఇందులోని రోగ నిరోధకశక్తి వలన కఠినమైన మొండి రోగాలు, దీర్ఘ వ్యాధులకు సైతం చెక చెప్పవచ్చునం టున్నారు డాక్టర్లు.

# పరకడుపున లీటరు నీళ్లు తాగితే...?

**నేటి** ఆధునిక యుగంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, ప్రకృతిలో చోటుచేసుకున్న మార్పులతో పాటు పలు కారణాల వలన మనలను పలు రకాలైన అనారోగ్యాలు వెన్నంటే వుంటాయి. అయితే ఎటువంటి ఆరోగ్య సమస్యలలైనా ఆదిలోనే హరించే దివ్యౌషధం మంచి నీళ్లే అని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి రోజు ఉదయం పూట లీటరు మంచి నీళ్లు తాగితే పలు రోగాలు మటుమాయమవుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

కార్యాలయాల్లో ఉద్యోగస్తులు రోజుకు తొమ్మిది, పది గంటల పాటు ఒకే సీట్లో కూర్చుని పనిచేస్తుంటారు. అటువంటి వారి పొట్టలో మందం చేరి, జీర్ణశక్తి 0తగ్గిపోతుంది. వారు ప్రతి రోజు ఉదయాన్నే మంచి నీళ్లు తాగితే, ఆ నీళ్లు పొట్టను క్లీన్ చేయడమే కాకుండా జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి.

ఉదయం పూట వ్యాయామం చేసే అలవాటు ఉన్న వాళ్లు చాలా ఎనర్జీ కోల్పోతుం టారు. అటువంటి వాళ్లకు ఒక లీటర్ మంచి నీళ్లు శరీరానికి ప్రొటీన్స్ బాగా అందేలా చూస్తాయి.



కోల్పోయిన ఎనర్జీని తిరిగి తెస్తాయి. అంతకాదండోయ్ రక్తంలోని మలినాలను తరిమికొడ తాయి. వాతావరణ కాలుష్యం కారణంగా పలువురి చర్మ డల్‌గా తయారవుతుంది. అటువంటి వారు క్రమం తప్పకుండా రోజు లీటరు నీళ్లు తాగితే చర్మ మెరిసిపోతుంది. మితి మీరి బరువు పెరిగిన వాళ్లు ప్రతి రోజు పరకడుపున మంచి నీళ్ల తాగితే బరువు అతి సులభంగా తగ్గిపోతారు. ముఖ్యంగా ఇటీవల అత్యధిక సంఖ్యలో పురుషులు ఎదుర్కునే సమస్య కిడ్నీలో రాళ్ల.

ఈ సమస్యకు అసలైన మందు మంచి నీళ్లే అని వైద్యు లు తెలుపుతున్నారు. రోజూ లీటర్ మంచి నీళ్లు తాగితే కిడ్నీలో రాళ్లు చేతులు. ఇంత టి మేలు చేసే మంచి నీళ్లను తాగడం ఎవరూ మరువకండి.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూ్యా మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్షన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.

# ఏయూ కు నాక్ లో తిరుగు లేని రాంక్

## ఏయూ వీసీ ప్రసాదరెడ్డికి ఏపీడబ్ల్యూజేఎఫ్ ఘనసన్మానం



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని గత నాలుగున్నర ఏళ్లుగా అత్యద్భుతంగా అభివృద్ధి చేసి నాక్ (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్) నుండి ఎం౦ గ్రేడ్ పొంది 3.74 స్కోర్స్ సాధించి భారతదేశంలోనే అగ్రగామి యూనివర్సిటీగా రూపొందించిన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య పి.వి.జి. డి.ప్రసాదరెడ్డిని మంగళవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా యూనిట్లు ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా ప్రసాదరెడ్డిచే ముందుగా కేక్ కట్ చేయించారు. ఆ తర్వాత బొకే, శాలువాల తో సన్మానించారు. సింహాద్రి అప్పన్న స్వామివారి జ్ఞాపిక అందించి సత్కరించారు. ఆంధ్రా యూనివర్సిటీకి ప్రసాదరెడ్డి చేస్తున్న సేవలను నేతలు కొనియాడారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ పట్నం జిల్లా అధ్యక్షులు పోతుమహంతి నారాయణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డి.రవికుమార్,ఏ సాంబశివరావు కోశాధికారి బి సీతారామమూర్తి, ఉపాధ్యక్షులు పి.ఎస్. ప్రసాద్, ఎన్ రామకృష్ణ, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావులు ప్రసాదరెడ్డిని సత్కరించారు. నాక్ నుండి యూనివర్సిటీ అత్యుత్తమ గ్రేడ్ సాధించడం వెనుక ప్రసాదరెడ్డి పడ్డ శ్రమను కొనియాడారు. దేశంలోని మిగిలిన యూనివర్సిటీల కంటే ఆంధ్రా యూనివర్సిటీ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన తీరును అభినందించారు.

# ఢిల్లీ పబ్లిక్ స్కూలు ను సందర్శించిన బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి



గాజువాక(విజయభాను న్యూస్): ఉక్కునగరంలో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మీద విద్యార్థులు, వారి తల్లి దండ్రులు,ఉపాధ్యాయ సిబ్బంది నుండి ఫిర్యాదులు వచ్చిన నేపధ్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కులు పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు జిల్లా స్థాయి అధికారులుతో కలిసి ప్రిన్సిపల్, ఉపాధ్యాయ సిబ్బంది ,తల్లి దండ్రులు మరియు విద్యార్థులు తో కలిసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ అందరితో స్నేహ పూర్వక వాతావరణంలో విద్యను అందించాలని ,బాలలు హక్కులు ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోబడును అని తెలిపారు. మళ్ళీ ఫిర్యాదులు వస్తె వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశాలు జారీ చేశారు.ప్రిన్సిపల్ వ్యవహార తీరుమీద కమిషన్ ఛైర్మన్ కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్మన్ ఎం.ఆర్.ఎల్ .రాధ,జిల్లా విద్యా శాఖ అధికారి లంక చంద్రకళ ,ఉప విద్యా శాఖ అధికారి ఏ.గౌరీ శంకర్,జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం రమేష్, సిబ్బంది మమత పాల్గొన్నారు.

# బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణలో అభ్యంతరాలు తెలపండి

## జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** మహా విశాఖపట్నం నగరపాల సంస్థ 8వ జోన్ పరిధిలోని సింహాచలం గోశాల జంక్షన్ నుండి అడవివరం జంక్షన్ వరకు ప్రధాన రహదారికి అనుసంధానించే 100 అడుగుల వెడల్పు గల బి ఆర్ టి ఎస్ క్యారిడార్ రహదారిని విస్తరణలో సంబంధించిన సర్వే నెంబరు వివరాలను జివిఎంసి 8వ జోనల్ కార్యాలయం లోను, జివిఎంసి ప్రధాన కార్యాలయంలోనూ జాబితాను ప్రదర్శించదమైనదని, వాటిపై అభ్యంతరాలు, సూచనలను సంబంధిత నిర్వాసితులు తెలియజేయాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా కోరారు. బి ఆర్ టి ఎస్ విస్తరణ నిర్వాసితులుగా 267 మందిని గుర్తించామని, వారి పేర్లు, ఫోన్ నెంబర్లతో తోపాటు కోల్పోయిన నిర్వాసితుల వివరాలను ఈ ప్రదర్శనలో ఉంచినట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులకు సంబంధించిన అంశాలతో అభ్యంతరాలు ఉంటే ఈరోజు నుండి 15 రోజుల్లోగా జివిఎంసి ప్రధాన కార్యాలయంలో గాని జూన్ 8 వేపగుంట జోనల్ కార్యాలయంలో గాని తెలియజేయ వలసినదిగా పేర్కొన్నారు. అభ్యంతరాలను పరిగణనలోనికి తీసుకున్న అనంతరం వాటి ఆధారంగా నిబంధన ప్రకారం టిడిఆర్ బాండ్లను జారీ చేయబడతాయని తెలిపారు.

# గరికపాటికి సాహిత్య కళా భారతి బిరుదు

## - 4 రోజుల ప్రవచనాలు ప్రారంభం



మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : ప్రముఖ ప్రవచన కర్త , అవధాన చక్ర వర్తి, పద్మ శ్రీ గరిక పాటి నరసింహా రావుకి సాహిత్య కళా భారతి బిరుదు తో ఘనంగా సత్కరించారు. విశాఖ మ్యూజిక్ – డ్యాన్స్ అకాడెమీ ఆధ్వర్యంలో పిఠాపురం కాలనీ లో గల కళా భారతి లో జరిగిన కార్యక్రమం లో ఆయనను ఈ బిరుదు తో ఘనంగా సత్కరించారు. సంస్థ అధ్యక్షుడు ఎం ఎస్ ఎన్ రాజు మాట్లాడుతూ, కార్తీక మాసం తొలి రోజే సాహిత్య కార్యక్రమం తలపెట్టాము అన్నారు. ఒక్క తెలుగులోనే అవధానం ప్రక్రియ వుంది అని గుర్తు చేశారు. సనాతన ధర్మానికి భారత దేశం నిలయం అన్నారు. అవధాన ప్రక్రియ లో గరికపాటి ఆయనకు ఆయనే సాటి అన్నారు. తమ సంస్థ అన్ని కలలను ప్రోత్సహిస్తుంది అన్నారు. గరిక పాటికి బిరుదు ప్రదానం సంస్థ కు అదృష్టం గా పేర్కొన్నారు.కళా భారతిలో మంగళ వారం సాయంత్రం బిరుదు ప్రధాన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి ఎల్ వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సనాతన ధర్మం విశిష్ఠత తెలిపే పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి.తెలుగు ప్రజల మేలు కొలుపు కోసం గరికపాటి ప్రవచనాలు ఉద్యమంగా చేస్తున్నారని కొనియాడారు. వారసత్వ సంపద పరిరక్షణ కోసమే గరిక పాటి తపన పడతారు అన్నారు. తెలంగాణ కళాశాలల్లో నైతిక విలువలు కోర్సు వుంది అని గుర్తు చేశారు. గరిక పాటి ప్రవచనాలు వచ్చే తరానికి కూడా అందించాలి అన్నారు. అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా స్టడీస్ పూర్వ విభాగాధిపతి డాక్టర్ జీ.ఇందిర

మాట్లాడుతూ, గరిక పాటికి ఎన్నో పురస్కారాలు లభించాయి అని గుర్తు చేశారు. మూఢ నమ్మకాలు నిర్మూలనకు ఆయన ప్రవచనాలు దోహదం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ సంస్థ ట్రస్టీ లు పైడా కృష్ణ ప్రసాద్ , విజయ కుమార్, తదితర ప్రముఖులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.సంస్థ కార్యదర్శి డాక్టర్ జీ ఆర్ కె. ప్రసాద్ ( రాంబాబు) మాట్లాడుతూ, ఈ బిరుదు గతంలో మల్లాది చంద్ర శేఖర్, శలాక రఘునాథ శర్మ, వోలేటి పార్వతీశం, వేదుల సుబ్రహ్మణ్యం, లకు ప్రదానం చేశామని గుర్తు చేశారు. గరికపాటి అత్యంత ప్రజాదరణ పొందిన ప్రవచన కర్త అన్నారు.నాలుగు రోజుల పాటు కార్తీక దీపం మహత్యం లో భాగంగా ' ఆకాశ దీపం – కాశీ ఖండం ' అంశం పై ప్రవచనాలు ప్రారంభం అయ్యాయి. ఈ ప్రవచనాలు ద్వారా కార్తీక దీపం విశిష్ఠత తెలియ జేశారు.సంస్థ ట్రస్టీ సుసర్ల రామ్ గోపాల్ మాట్లాడుతూ, ఈనెల 17 వరకు రోజు సాయంత్రం 5.30 గంటలకు ప్రవచనాలు వుంటాయి అన్నారు. అలాగే, సన్మాన పత్రం చదివారు. అతిథులను శాలువా, జ్ఞాపకాలతో ఘనంగా సత్కరించారు.

# 2024 లో వైసిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలి

## - డీసీసీబీ చైర్మన్, విశాఖ నగర వైకాపా అధ్యక్షుడు కోలా గురువులు



మధురవాడ (విజయభాను న్యూస్): 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా అందరూ అకుంఠిత దీక్షతో అంకితభావంతో పనిచేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పిలుపునిచ్చారు. ఎండాడ లా కాలేజీ రోడ్ లో గల వైసిపి కార్యాలయంలో కోలా గురువులు ఆధ్వర్యంలో పార్టీ విశాఖపట్నం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల జోనల్ ఇన్చార్జులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా గురువులు మాట్లాడుతూ ఈనెలలో ప్రారంభం కాబోయే రెండో విడత సామాజిక సాధికార యాత్ర (బస్సు యాత్ర) ను విజయవంతం చేయాలని కోరారు, అదేవిధంగా ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలన్నారు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతమైందని, ఆ కార్యక్రమాన్ని కూడా ప్రచారం చేయాలని తెలియజేశారు. అనంతరం కోలా గురువులు అధ్యక్షతన ఏర్పాటైన నూతన కమిటీ సభ్యులందరికీ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దామ సుబ్బారావు, పీల ఉమారాణి, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు జీ రవి రెడ్డి, జోనల్ ఇన్చార్జీలు కలదండి బద్రీనాథ్, వంకాయల మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు అధ్యక్షతన నూతనంగా నియమించబడిన జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గపల్లి అప్పల రాజు, నీలపు వెంకట రమణా రెడ్డి, మసిన లక్ష్మి, పళ్ళ చిన్న తల్లి, కోమటి శ్రీనివాసరావు, రోజా గోండుల రాణి, కోశాధికారి బి.ఉమా మహేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి మద్దిల వెంకట రమణ, జీరు వెంకట రెడ్డి, మణిశెట్టి నాగేశ్వరరావు, సంకాబతుల సన్యాసిరావు, బులుసు జగదీష్, లంకా భాస్కర్ రావు, సరగడం వెంకట లక్ష్మి, పల్లత కృష్ణ, జిల్లా పార్టీ కార్యనిర్వాహక సభ్యులు పిల్లా సూరి బాబు, పందిరి విజయ కుమార్, పోతున సూరి బాబు, యానంరెడ్డి రమణారెడ్డి, గరికిన ధన లక్ష్మి, పీలా వెంకట పరదేశి నాయుడు, కందిమళ్ల రాజ శేఖర్,కోడూరు సుశీల, కె.శ్రీనివాస్ రాజు, కోటనాన రవి, పేరం రామకృష్ణా రెడ్డి, నడిగుట్ల సూర్య నారాయణ,అనుబంధ జిల్లా ఆళ్ళ శివగణేష్, అదాల కృపాజ్యోతి, కలిదిండి బంద్రీనాథ్,మొకర అప్పల నాయుడు అన్నమయ్య,మాన్యాల శ్రీనివాస్,బోని శివ రామకృష్ణ,పెంద్ర అప్పన్న, వానపల్లి ఈశ్వరరావు, బయ్యవరపు రాధ, చిక్కా సత్యనారాయణ, బోండా ఉమామహేశ్వర రావు, లెంక రాంబాబు, అద్దేపల్లి రవిబాబు, మేడి ఆనంద్ ప్రసాద్ (బాబ్జీ నాయుడు) లకు సత్కరించారు.



# ఎర్రచందనం సాగు ఎగుమతులపై ఆంక్షల తొలగింపు

ఢిల్లీ: ఎర్రచందనం సాగు,ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు తొలగించింది. ఈ మేరకు కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్ కీలక ప్రకటన చేశారు.సంక్లిష్ట వాణిజ్య ప్రక్రియ సమీక్ష నుంచి ఎర్ర చందనం తొలగించినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భూపేందర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. రైతులు ఇకపై ఎర్రచందనం సాగు చేసుకోవచ్చని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ప్రకటించారు. ఇటీవల స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో జరిగిన కన్వెన్షన్‌లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై రైతులు ఎర్రచందనాన్ని పండించి, ఎగుమతి చేయడానికి వీలుపడుతుందని వెల్లడించారు. 2004 నుంచి భారత్‌లో లభ్యమయ్యే ఎర్రచందనం సంక్లిష్ట వాణిజ్య ప్రక్రియ సమీక్ష కింద ఉండటంతో సాగు, ఎగుమతులపై నిషేధం విధించామన్నారు. సంక్లిష్ట వాణిజ్య ప్రక్రియనుంచి తొలగించడం వల్ల రైతులకు ఎర్రచందనం సాగుకు ప్రోత్సాహం లభిస్తుందని కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మధుమేహ వ్యాది పై జిమ్సర్ అవగాహన




సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** ప్రపంచ మధుమేహ వ్యాది నివారణ ధినోత్సవం సంసదర్భంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్య కళాశాల ఆసుపత్రి, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ మరియు పారామెడికల్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం మధుమేహ వ్యాదిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిమ్సర్ ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ముఖ్యఅతిధిగా హజరయ్యారు. ఆహరపు అలవాట్లు, మారుతున్న జీవన శైలి మధుమేహ వ్యాది కేసులు పెరగాడానికి కారణమన్నారు. ప్రతి ఒక్కరికి వైద్యం అందాలన్న నినాధంతో ఈ ఏడాది మధుమేహ వ్యాది నివారణ దినం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గీతం ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఆవగాహన ఆరోగ్య ర్యాలీలో జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిమ్సర్ ఆసుపత్రి ఆవరణంలో మధుమేహ వ్యాది పరీక్ష శిభిరాన్ని నిర్వహించారు. దాదాపు 500 మందికి ఉచితంగా మధుమేహ వ్యాది పరీక్షలను నిర్వహించి తగు సూచినలు చేశారు. మధుమేహ వ్యాధి నివారణకు తమ వంతు కృషి చేస్తామని వైద్య విద్యార్థులు, నర్సింగ్ మరియు పారామెడికల్ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సామాజిక వైద్య విద్యార్థి విభాగం అధిపతి డాక్టర్ చైతన్య, గీతం నర్సింగ్ ప్రిన్సిపాల్ మెంకటేశ్వరరావు, జిమ్సర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రమణరావు తదితరులు పాల్గన్నారు.

# ఏ.ఆర్.సి కు సురక్షితంగా మగ ఎలుగుబంటి



విశాఖ రూరల్ : మధురవాడ (విజయభాను న్యూస్) : విజయనగరం జిల్లా గజపతినగరం అటవీశాఖ అధికారులకు చిక్కిన ఎలుగుబంటిని ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ నేతృత్వంలోని బృందం, విజయనగరం అటవీ డివిజన్ సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా రక్షించారు. మంగళవారం సుమారు 6 సంవత్సరాల వయస్సు ఉన్న మగ ఎలుగుబంటి గ్రామంలోకి ప్రవేశించినట్లుగా విజయనగరం డి.ఎఫ్.ఓ కు అందించిన సమాచారం మేరకు విశాఖ జూ క్యూరేటర్ డా. నందనీ సలారియా స్పందించి జూ వెటర్నరీ డా ఫణింద్ర నేతృత్వంలోని సిబ్బందిని ఘటనా స్థలానికి పంపించారు. సాయంత్రం సమయానికి ఎలుగుబంటికి మత్తు ఇచ్చి తీసుకుని వచ్చారు. మెడ మరియు కాళ్ళ చుట్టూ ఉన్న ఉచ్చులు తొలగించి, ప్రథమ చికిత్స అందించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో రాత్రి సమయంలో విశాఖలోని యానిమల్ రెస్క్యూ సెంటర్ కు సురక్షితంగా తరలించారు. వైజాగ్ జూ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ అందించిన నివేదిక ప్రకారం ఎలుగుబంటి శరీరంపై కొన్ని గాయాలు కనిపించాయని, వాటికి చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com